f /manamnews
www.manamnews.com
# మనం
జనం కోసం అక్షర యజ్ఞం..
తిరుపతి | గురువారం • 9-3-2023 • సంపుటి:7 • సంచిక:63 • పేజీలు:8 • వెల:రూ.5
AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM
ఫాల్గుణమాసం, గురువారం, తిథి: విదియ, సా.8.54 వరకు, నక్షత్రం: హస్త, ఉ.4.20 నుంచి రేపు ఉ.5.57 వరకు, వర్జ్యం: మ.2.21-4.02 వరకు, దుర్ముహూర్తం: మ.12.03-12.50 వరకు, రాహుకాలం: మ.1.55-3.24 వరకు

జనాభా పెంచేందుకు

## చైనా అవస్థలు

2 వధువులకు సొమ్ము ఇవ్వడంపై చర్యలు



శరవేగంగా 5జీ విస్తరణ

మరో 27 నగరాల్లో జియో 5జీ సేవలు

తెలుగు రాష్ట్రాల్లో ఈ సిటీల్లోనే 2




## పాక్ మాటలకు స్పందించడం కూడా దండగే..

### భారత్ ఘాటు విమర్శలు




యునైటెడ్ నేషన్స్: అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు తప్పలేదు. ఐరాసలో మహిళల భద్రతపై చర్చ సందర్భంగా కశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాది పాక్‌కు భారత్ గట్టి సమాధానమిచ్చింది. అలాంటి ద్వేషపూరిత, అసత్య ప్రచారాలకు ప్రతిస్పందించడం కూడా దండగే అని దుయ్యబట్టింది. అసలేం జరిగిందంటే. .అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో 'మహిళ, శాంతి, భద్రత' అనే అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ.. మరోసారి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఐరాసకు భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ ఘాటుగా స్పందించారు. ''ఈ రోజు మనం ప్రపంచవ్యాప్తంగా మహిళలకు.. మిగతా 2లో

# లిఖితపూర్వక హామీ ఇవ్వండి

మినిట్స్ వివరాలు ఇవ్వకపోతే యథావిధిగా ఉద్యమం

ఆయుధం ఇంకా మా చేతుల్లో ఉంది

ఏపీ ఐకాస అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



అమరావతి, మార్చి 8 (మనం న్యూస్): ప్రభుత్వ హామీలన్నీ లిఖిత పూర్వకంగా ఇస్తే ఉద్యమ కొనసాగింపుపై పునరాలోచన చేస్తామని ఏపీ ఐకాస అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. అది కూడా బుధవారం సాయంత్రంలోగా మినిట్స్ కాపీలు ఇస్తే రేపటి నల్ల రిబ్బన్ల నిరసన విరమిస్తామన్నారు. లేదంటే యథావిధిగా నిరసన కొనసాగుతుందని చెప్పారు. ఈ అంశాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి స్పష్టంగా చెప్పినట్లు బొప్పరాజు వెల్లడించారు. పెండింగ్ బిల్లులను మూడు దశలుగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు.బొప్పరాజు బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ''మిగిలిన పీఆర్సీ బకాయిలు, కొత్త డీఏలు తదితర అంశాలపై స్పష్టత రావాల్సిన తరుణంలో మళ్లీ సీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 16న జరిగే సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకుంటామని చెబుతున్నారు. వాటన్నింటినీ లిఖితపూర్వకంగా మినిట్స్ రూపంలో ఇవ్వాలని మంగళవారం రాత్రి జరిగిన సమావేశంలో మంత్రుల కమిటీ, సీఎస్కు తెలియజేశాం. ఒకవేళ బుధవారం సాయంత్రంలోపు మినిట్స్ ఇవ్వకపోతే యథావిధిగా ఉద్యమ కార్యాచరణ కొనసాగిస్తాం'' అని వెల్లడించారు. రాష్ట్రంలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలతో తమకు సంబంధం లేదన్న బొప్పరాజు.. తమ అజెండా నుంచి పక్కకు వెళ్లేది లేదని తేల్చి చెప్పారు. కాగా.. పెండింగ్ ఆర్థిక డిమాండ్లు తీర్చాలంటూ ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమ కార్యాచరణకు పిలుపునిచ్చిన నేపథ్యంలో, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంగళవారం అమరావతి సచివాలయంలో మంత్రుల కమిటీ సమావేశమైంది. అయితే ఉద్యోగసంఘాలతో జరిగిన మంత్రుల కమిటీ సమావేశం ఏమీ తేలకుండానే ముగిసింది. ఉద్యోగ సమస్యల పరిష్కారంపై ఉద్యోగ నేతలు లిఖితపూర్వక హామీ కోరగా, నెలాఖరుకు రూ. 3 వేల కోట్లు ఇస్తామంటూ మంత్రుల కమిటీ దాటవేసింది. దీంతో ఉద్యమ కార్యాచరణ ఆగేదేలేదని బొప్పరాజు తేల్చి చెప్పారు. ప్రభుత్వం మాత్రం నెలాఖరుకు చేస్తాం... ఏప్రిల్లో చేస్తాం... అంటూ మాటల హామీలతోనే సరిపెట్టింది. దీంతో ఇతిమిత్థంగా ఏమీ తేలకుండానే సమావేశం ముగిసిపోయింది.

దుష్ప్రచారం చేస్తే

# కోర్టుకు వెళతాం

నిధులు ఎవరి ఖాతాకు వెళ్లాయో చెప్పగలరా?

స్కిల్ స్కాంలో సీమెన్స్ తప్పుకు చంద్రబాబుది బాధ్యతా?

టీడీపీ నేత పయ్యావుల సవాల్



అమరావతి, మార్చి 8 (మనం న్యూస్): టీడీపీకి చెందిన ఎవరెవరి ఖాతాలకు స్కిల్ డెవలప్మెంట్ నిధులు వెళ్లాయో వివరాలు విడుదల చేయగలరా? అంటూ ప్రజా పద్దుల కమిటీ ఛైర్మన్, టీడీపీ నేత పయ్యావుల కేశవ్ సవాల్ చేశారు. నిధుల విడుదలకు సంతకం చేసిన ప్రేమ్‌చంద్రా రెడ్డి ప్రస్తావన ఎందుకు తీసుకురావడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఆలోచనలకు భి న్నంగా అర్జా శ్రీకాంత్ నివే దిక ఇచ్చారని పయ్యావుల తెలిపారు. సీమెన్స్ సంస్థతో కుదుర్చుకున్న ఒ ప్పందం, సాఫ్ట్‌వేర్ వాల్యూయేషన్ సర్టిఫికేషన్ డాక్యుమెంట్లను పయ్యావుల మీడియాకు విడుదల చేశారు. సీమెన్స్ సంస్థకు నిధులు విడుదల చేస్తూ ప్రేమ్ చంద్రారెడ్డి సంతకం చేశారని గుర్తు చేశారు. ప్రేమ్ చంద్రారెడ్డి ఏమైనా నాటి సీఎం చంద్రబాబు చెబితే సంతకం చేశానని చెప్పారా? అని ప్రశ్నించారు. ఆయన కూడా ఆషామాషీగా నిధులు విడుదల చేయలేదన్న పయ్యావుల.. సాఫ్ట్వేర్ వాల్యూయేషన్ చేయించి, సర్టిఫికేషన్ చేయించిన తర్వాతే నిధులు విడుదల చేశారని వెల్లడించారు. సాఫ్ట్‌వేర్.. మిగతా 2లో

త్రిపుర సీఎంగా

## రెండోసారి

ప్రధాని సమక్షంలో

మాణిక్ సాహా ప్రమాణం



అగర్తల: త్రిపుర ముఖ్యమంత్రిగా మాణిక్ సాహా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ.. ముఖ్యమంత్రిగా మరోసారి సాహానే ఎంపిక చేసింది. దాంతో ఆయన రెండోసారి సీఎం పీఠాన్ని అధిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ.. మిగతా 2లో

రాష్ట్రంలో పూర్తిగా

# పడకేసిన వైద్యం

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



అమరావతి, మార్చి 8 (మనం న్యూస్): రాష్ట్రంలో వైద్యం పూర్తిగా పడకేసిందని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. రాష్ట్రంలో మద్యం రేట్లు పెంచిందని, సీఎం జగన్ వ్యక్తి గత ఆదాయం పెంచుకోవడం కోసమేనని దుయ్యబట్టారు. టీడీపీ అధికారంలోకి రాగానే అన్నీ పథకాలను పునరుద్ధరిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్భయ నిధులు కూడా ఖర్చు పెట్టని ప్రభుత్వం.. ఏం రక్షణ ఇస్తుంది? అని ప్రశ్నించారు. ఆరుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు అత్యాచారం కేసుల్లో ఉన్నారని ఆరోపించారు. మద్యపాన నిషేధం చేయకపోతే ఓట్లు అడగను అని చెప్పిన జగన్... ఇప్పుడు ఆ మద్యంపై అప్పులు తెస్తున్నారని దుయ్యబట్టారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు తమ మద్దతు ఉంటుందని చంద్రబాబు తెలిపారు.

# అగ్రి గోల్డ్‌పై అప్పుడలా.. ఇప్పుడిలా..?

బాధితుల సమస్య పరిష్కారంపై శ్వేత పత్రం విడుదల చేయండి

సీఎం జగన్‌కు సోము వీర్రాజు లేఖ..



అమరావతి, మార్చి 8 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు మరో లేఖ రాశారు బీజేపీ ఏపీ చీఫ్ సోము వీర్రాజు.. అగ్రి గోల్డ్ బాధితుల సమస్య పరిష్కారంపై తన లేఖలో పేర్కొన్నారు.. అగ్రి గోల్డు బాధితుల పరిష్కారంపై శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు.. అధికారంలోకి వచ్చిన 6 మాసాల్లో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను న్యాయస్థానాల పరిధి నుండి దాటి పరిష్కరిస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. అయితే, అధికారం వచ్చి మూడున్నరేళ్లు దాటినా ఎందుకు పరిష్కరించలేదు? అని ప్రశ్నించారు. అగ్రి గోల్డు సంస్థ మదుపు చేసిన కష్టమర్లకు సకాలంలో నగదు చెల్లింపు చేయక పోవడంతో 142 మంది మృతి చెందారని ఆరోపించారు.. ఆనాడు అసెంబ్లీలో అప్పటి ముఖ్యమంత్రి మూడు లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లిస్తానంటే.. ఆనాడు మీరు (వైఎస్ జగన్) 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లిస్తానని చెప్పారని లేఖలో గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క నయా పైసా అయినా ఎక్స్ గ్రేషియా చెల్లించారా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 10 వేలులోపు పరిధి ఉన్న బాండ్లుకు 2019 సంవత్సరంలో రూ. 250 కోట్లు, 2021 ఆగస్టులో రూ. 667 కోట్లు మేరకు మాత్రమే బాండ్లు పరిష్కారం జరిగింది.. అయితే ..మిగతా 2లో

## అస్సాంలో గూఢచర్యం

పాక్ ఏజెంట్లకు సిమ్ కార్డుల సరఫరా..!



న్యూఢిల్లీ, మార్చి 8: పాకిస్థానీ ఏజెంట్లకు సిమ్ కార్డులు సరఫరా చేస్తున్న ఐదుగురు వ్యక్తులను అస్సాంలో అరెస్టు చేశారు. నాగౌన్, మోరిగాన్ జిల్లాల్లోని ఈ అరెస్టులు జరిగినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. వీరి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, ఇతర ప్రమాదకర మెటీరియల్ స్వాధీనం చేసుకొన్నారు. విదేశీ దౌత్యకార్యాలయానికి రక్షణ శాఖ కీలక సమాచారం చేరవేసేందుకు వినియోగిస్తున్న ఓ హ్యాండ్ సెట్ కూడా దీనిలో ఉన్నట్లు గుర్తించారు. ఈ ..మిగతా 2లో

## ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల

మే15 నుంచి ఏపీఈఏపీసెట్



అమరావతి, మార్చి 8 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశాలకు నిర్వహించే ఏపీఈఏపీసెట్-2023 పరీక్ష తేదీలను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. మే 15 నుంచి 18 వరకు ఇంజినీరింగ్.. మే 22, 23 తేదీల్లో ఫార్మసీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. ఈఏపీసెట్ దరఖాస్తుకు ఈనెల 11 నుంచి వచ్చే నెల 15 వరకు గడువు ఇచ్చింది. అలాగే మే 5న ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఈసెట్) నిర్వహించనుండగా.. దరఖాస్తుకు మార్చి 10 నుంచి ఏప్రిల్ 10 వరకు అవకాశం కల్పించింది. మే 24, 25న ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఐసెట్) పరీక్షలు జరపగా.. దరఖాస్తుకు ఈనెల 20 నుంచి ఏప్రిల్ 19 వరకు గడువు ఇచ్చింది.

## మహిళలకి 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

జనసేన అధినేత పవన్‌కల్యాణ్



అమరావతి, మార్చి 8 (మనం న్యూస్): వాడవాడలా మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. చట్టసభల్లో, అన్ని చోట్ల మహిళలకి 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే అన్నారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి. మహిళా రిజర్వేషన్ల అంశాన్ని మా పార్టీ ఎన్నికల ప్రణాళికలో పొందుపరిచింది. మహిళల రిజర్వేషన్లు సాధించే విషయంలో నా రాజకీయ ప్రయత్నం చిత్తశుద్ధితో కొనసాగుతుంది.స్త్రీ సంపూర్ణ సాధికారిత సాధించడానికి, వారు స్వేచ్ఛగా జీవించడానికి మన సమాజం, ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. మహిళలపై అఘాయిత్యాలు జరగని సమాజం ఆవిష్కృతం కావడానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. మహిళా దినోత్సవం వేళ మహిళా మణులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సృష్టిలో సగభాగం మహిళ, ప్రతీ మనిషి జీవితంలో కీలకపాత్ర పోషించే ఆడపడుచులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంపూర్ణ స్త్రీ సాధికారత సాధించాలని ఆకాంక్షిస్తున్నాం అని ట్వీట్ చేశారు పవన్.

## తగ్గిన బంగారం, వెండి ధర



న్యూఢిల్లీ, మార్చి 8: దేశంలో బంగారం ధర తగ్గుముఖం పట్టింది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.615 మేర తగ్గి 55,095 వద్ద ముగిసింది. వెండి ధర సైతం కిలోకు రూ. 2,285 మేర తగ్గి రూ.62,025 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గుముఖం పట్టడంతో పసిడి ధర దిగి వచ్చింది. గత ట్రేడింగ్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.55,710 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు తగ్గడంతో స్పాట్ మార్కెట్లో బంగారం ధరలు తగ్గుముఖం పట్టినట్లు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 1814 డాలర్లు, ఔన్సు వెండి 20.05 డాలర్ల చొప్పున ట్రేడవుతున్నాయి. వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు ఇందుకు దోహదం చేశాయి. వడ్డీ రేట్లు అంచనాలకు మించి పెరుగుతాయని సంకేతాలు ఇచ్చారు. దీంతో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయని సౌమిల్ గాంధీ తెలిపారు. (వాస్తవ ధరలకు స్పాట్ మార్కెట్ ధరలకూ వ్యత్యాసం ఉంటుంది. పన్నులు అదనం)

### మంచిమాట

మన లక్ష్యాలు,
ఆలోచనలు, విలువలు
మరిచిపోయినప్పుడు
మాత్రమే అపజయం
పాలవుతారు.

శుభోదయం

## మహిళలకు లోకేష్ పాదాభివందనం



పీలేరు, మార్చి 8 (మనం న్యూస్): వైసీపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కోసం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్.. ఇవాళ కూడా పీలేరు నియోజకవర్గంలో నడక కొనసాగించారు ..మిగతా 2లో

## ఏపీలో ప్రతీ పథకంలోనూ మహిళలకే పెద్దపీట

మహిళా జర్నలిస్టులు రాణించడం సంతోషంగా ఉంది

ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్



అమరావతి, మార్చి 8 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లో మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా.. బుధవారం విజయవాడ ఏపీ ప్రెస్ అకాడమీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా.. ఏపీ ..మిగతా 2లో

## అక్రమంగా ప్రవేశిస్తే రువాండాకు తరలిస్తాం..!

రిషి సునాక్ హెచ్చరిక




లండన్: దేశంలోకి అక్రమంగా ప్రవేశించేవారిపై ఇక కఠినంగా వ్యవహరిస్తామని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ హెచ్చరించారు. అక్రమ మార్గాల ద్వారా చొరబడే వారిని శరణార్థిగా పరిగణించేందుకు అనుమతించబోమని స్పష్టం చేశారు. బోట్ల ద్వారా అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్నవారికి అడ్డుకట్ట వేసేందుకు బ్రిటన్ కొత్తగా తీసుకువచ్చిన విధానానికి సంబంధించిన వివరాలను రిషి సునాక్ మీడియా ముందు వెల్లడించారు. 'అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తే.. మిగతా 2లో

## జనాభా పెంచేందుకు చైనా అవస్థలు

బీజింగ్, మార్చి 8: చైనాలో జననాల రేటు గణనీయంగా తగ్గిపోవడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. తాజాగా జననాలను పెంచేందుకు చర్యలు చేపట్టింది.పెళ్లి సమయంలో వధువుకు సొమ్ము ముట్టజెప్పే సంప్రదాయాన్ని కట్టడి చేయడం మొదలుపెట్టింది. చైనాలో వరుడు తన సంపదను వధువు వద్ద ప్రదర్శించడానికి, ఆమెను పెంచినందుకు అత్తింటివారికి సొమ్ములు ముట్టజెప్పే సంప్రదాయం ఉంది. దీనిని 'కైలీ' అంటారు. చైనాలో జరిగే మూడొంతుల పెళ్లిళ్లలో ఈ సంప్రదాయం కొనసాగుతోంది. ఇందుకోసం వరుడి కుటుంబాల్లో వార్షికాదాయానికి దాదాపు కొన్ని రెట్ల మొత్తం వధువు కుటుంబీకులకు చెల్లించాల్సిన పరిస్థితులు కూడా నెలకొన్నాయి. ఇప్పటికే పలు మార్లు ఈ సంప్రదాయాన్ని అడ్డుకొనేందుకు చైనా యత్నించింది.జననాల రేటు పతనాన్ని అడ్డుకొనేందుకు తాజాగా మరోసారి చైనా అధికారులు ఈ సంప్రదాయంపై దృష్టిపెట్టారు. ఓ వైపు దేశంలో ఆర్థిక మందగమనం కారణంగా పెళ్లిళ్ల వ్యవహారం ఖరీదుగా మారిపోయింది. ఇప్పటికే దేశంలో చాలా తక్కువ మంది పెళ్లిళ్లు చేసుకొని సంతానాన్ని కంటున్నారు. ఈ పరిస్థితికి 'కైలీ' కారణమని భావిస్తున్నారు. జనవరిలో సెంట్రల్ హుబే ప్రావిన్స్లో అధికారులు కైలీ విధానం అమలు చేసేవారిపై చర్యలు తీసుకోవడం మొదలుపెట్టారు. అంతేకాదు జింగ్సి నగరంలో కైలీ అడగబోమని యువతుల చేత సంతకాలు చేయించారు. ఉమెన్స్ డే సందర్భంగా జింగ్షూ ప్రావిన్స్ రాజధానిలో సామూహిక వివాహాలను కూడా ఏర్పాటు చేశారు.మరోవైపు జననాల రేటు పెంచేందుకు చైనాలో కొత్త పాలసీలను తీసుకొస్తున్నారు. సంతానం కన్నవారికి సబ్సిడీలు ఇవ్వడం, పెళ్లిళ్లకు అదనపు లీవ్లు ఇవ్వడం వంటివి ప్రవేశపెట్టింది. దీంతోపాటు పెళ్లిచేసుకోని జంటలు తమ సంతానాన్ని రిజిస్టర్ చేసుకొనే అవకాశం కూడా ఇస్తున్నారు. కానీ, ఈ నిర్ణయాలు పురుషులకు అనుకూలంగా ఉన్నాయని.. సమాజంలో స్త్రీలకు ఉన్న ఆధిపత్యాన్ని దెబ్బతీసేందుకు జిన్పింగ్ సర్కారు యత్నిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. చైనాలో కొన్ని చోట్ల వరుడి కుటుంబీకులు సొమ్ము తీసుకొనే సంప్రదాయం కూడా ఉంది. కానీ, అధికారులు దానిపై దృష్టిపెట్టకపోవడాన్ని తప్పుపడుతున్నారు. చైనాలో వన్చైల్డ్ పాలసీని అమలు చేసిన సమయంలో కైలీ విధానం అమల్లోకివచ్చింది. ఆ సమయంలో పురుషుల సంఖ్య గణనీయంగా పెరిగిపోయి.. స్త్రీల సంఖ్య తగ్గింది. దీంతో వధువు కుటుంబీకులు భారీ స్థాయిలో సొమ్మును ఆశించడం మొదలుపెట్టారు. తమ జనాభా ఇటీవలి కాలంలో తొలిసారిగా తగ్గినట్లు చైనా ప్రకటించింది. 2021 కంటే 2022 చివరినాటికి తమ దేశ జనాభా 8.50 లక్షలు తగ్గిందని అక్కడి నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ (ఎన్బీఎస్) మంగళవారం తెలిపింది. 95.6 లక్షల జననాలు, 1.04 కోట్ల మరణాలు ఉండటంతో చైనా మొత్తం జనాభా 141.18 కోట్లుగా ఖరారు చేశారు. ఇందులో పురుషులు 72.2 కోట్లు ఉండగా, మహిళలు 68.97 కోట్ల మంది ఉన్నారు. ఈ లెక్క చైనా ప్రధాన భూభాగానికే పరిమితం. హాంకాంగ్, మకావ్ భూభాగాలతోపాటు స్థానికంగా ఉంటున్న విదేశీయులను పరిగణనలోకి తీసుకోలేదు.

## పాక్ మాటలకు స్పందించడం కూడా దండగే

(మొదటిపేజీ తరువాయి)

భద్రత, శాంతియుత పరిస్థితులను నెలకొల్పాలనే ముఖ్యమైన అంశంపై చర్చ జరుపుతున్నాం. ఈ చర్చ ఆవశ్యకతను మేం గుర్తించి దానికి పూర్తి గౌరవిస్తున్నాం. దానిపైనే మా దృష్టంతా. ఈ సమయంలో జమ్మూకశ్మీర్పై పాకిస్థాన్ ప్రతినిధులు చేసిన పనికిమాలిన, నిరాధారమైన, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. అలాంటి ద్వేషపూరిత, అసత్య ప్రచారాలకు ప్రతిస్పందించడం కూడా దండగే'' అని ఆమె మండిపడ్డారు. కశ్మీర్ అంశాన్ని ఎత్తిచూపి అంతర్జాతీయ వేదికలపై భారత్ను దోషిగా నిలబెట్టాలని పాక్ గతంలోనూ పలుమార్లు ప్రయత్నించి భంగపాటుకు గురైన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ పూర్తిగా భారత్లో అంతర్భాగమేనని, వాటిపై ఎవరూ జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని భారత్ ఇదివరకే దాయాదికి గట్టిగా చెప్పింది. పొరుగు దేశంతో తాము సాధారణ సంబంధాలనే కోరుకుంటున్నామని న్యూఢిల్లీ మరోసారి స్పష్టం చేసింది. అయితే ఆ బంధం కొనసాగాలంటే.. బీభత్సం, శత్రుత్వం లేని వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత ఇస్లామాబాద్పైనే ఉందని నొక్కి చెప్పింది.

## త్రిపుర సీఎంగా రెండోసారి

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ హాజరయ్యారు. అలాగే ఈశాన్య రాష్ట్రాల సీఎంలు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 60 స్థానాలున్న త్రిపుర అసెంబ్లీలో బీజేపీ 32 సీట్లు కైవసం చేసుకొని అతిపెద్ద పార్టీగా అవతరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మిత్రపక్షం ఐపీఎఫ్టీ పార్టీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొదట్లో ముఖ్యమంత్రి పదవికి సాహాతో పాటు కేంద్రమంత్రి ప్రతిమా భౌమిక్ పేరు కూడా వినిపించింది. అయితే నూతనంగా ఎన్నికయిన ఎమ్మెల్యేల సమావేశంలో సాహాకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. బిప్లవ్ దేబ్ స్థానంలో సాహా గతేడాది మార్చి 14న త్రిపుర సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

## అస్సాంలో గూఢచర్యం

(మొదటిపేజీ తరువాయి)

ఘటనపై అస్సాం రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతినిధి ప్రశాంత భు యాన్ మాట్లాడుతూ ఇంటెలిజెన్స్ బ్యూరో, ఇతర మార్గాల్లో లభించిన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు వెల్లడించారు. రెండు జిల్లాల్లో కలిపి దాదాపు 10 మంది వ్యక్తులు వివిధ సర్వీసు ప్రొవైడర్ల నుంచి తప్పుడు మార్గాల్లో సిమ్కార్డులను కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. వీటిల్లో కొన్ని పాకిస్థాన్ ఏజెంట్లకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మంగళవారం నిర్వహించిన ఆపరేషన్లో అష్కిల్ ఇస్లాం, బొడోరుద్దీన్, మిజనూర్ రహ్మాన్, వాహిదుజ్ జమాన్లను అరెస్టు చేసినట్లు ప్రకటించారు. వీరి వద్ద నుంచి 18 మొబైల్ ఫోన్లు, 136 సిమ్కార్డులు, ఫింగర్ప్రింట్ స్కానర్, హైటెక్ సీపీయూ, బర్త్ సర్టిఫికెట్లు, పాస్బుక్స్, ఫొటోలు ఉన్నాయి. నిందితులను ఇంటరాగేషన్ చేయగా వారిలో ఒకరు రక్షణశాఖ సమాచారాన్ని పాకిస్థాన్కు ఇస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. అష్కిల్ ఇస్లాం అనే వ్యక్తి పాకిస్థాన్కు వాట్సాప్ కాల్స్ చేస్తున్నట్లు తేలింది. అతడు భారత రక్షణ దళాల కీలక సమాచారం పాకిస్థాన్కు అందించినట్లు గుర్తించారు. అతడు వాడుతున్న మొబైల్కు రెండు ఐఎంఈఐ నెంబర్లు కనుగొన్నారు. వీరిని ఇంటెలిజెన్స్ బ్యూరో కూడా విచారించనున్నదని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

## మహిళలకు లోకేష్ పాదాభివందనం

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన స్థానికంగా ఉన్న మహిళా నేతలతో భేటీ అయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు గతంలో టీడీపీ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పుకున్నారు. పీలేరు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ ఇవాళ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారికి ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చారు. పాదయాత్రలో వారితో కలిసి అడుగులో అడుగు వేశారు. వారి సమస్యలు విన్నారు. తనతో కలిసి ఫొటోలు దిగేందుకు వచ్చిన మహిళలు, యువతులతో కలిసి సెల్ఫీలు ఇచ్చారు. అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాదయాత్ర విరామంలో స్థానిక మహిళా నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రూపాల్లో మహిళలు అందిస్తున్న సేవలు, వివిధ రంగాల్లో రాణిస్తున్న తీరు, ఏపీలోనూ మహిళల పరిస్థితిపై నారా లోకేష్ తన అభిప్రాయాలు పంచుకున్నారు. పీలేరులో మహిళలతో భేటీ అయిన నారా లోకేష్ పలు అంశాలపై వారితో మాట్లాడిన తర్వాత వారు చేస్తున్న సేవలకు పాదాభివందనం చేశారు. దీంతో అక్కడున్న మహిళలు కాసేపు ఆశ్చర్యపోయారు. అనంతరం లోకేష్తో తమ సమస్యలు చెప్పుకున్నారు.

# దుష్ప్రచారం చేస్తే కోర్టుకు వెళతాం

(మొదటిపేజీ తరువాయి)

వాల్యూయేషన్ చేసింది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థేనని కేశవ్ స్పష్టం చేశారు. ఆ విషయాన్ని ఈ ప్రభుత్వం ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. సీమెన్స్ వ్యవహారంపై అర్జా శ్రీకాంత్ను ఈ ప్రభుత్వం నివేదిక అడిగింది. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో అధ్యయనం చేసి వచ్చి.. అంతా బాగుందని ఆయన నివేదిక ఇచ్చారన్నారు. అర్జా శ్రీకాంత్ ఇచ్చిన నివేదిక ప్రభుత్వ పెద్దలకు నచ్చలేదని తెలిపారు. ఇప్పుడు మరోసారి అర్జా శ్రీకాంత్ను విచారణ పేరుతో పిలిచి వేధించి తమకు అనుకూలంగా నివేదిక ఇప్పించుకుంటారా అని మండిపడ్డారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కట్టు కథలు మళ్లీ మొదలు పెట్టారని ధ్వజమెత్తారు. ఏదో పెద్ద స్కామ్ జరిగినట్టు చెప్పుకొస్తున్నారని దుయ్యబట్టారు. గత నాలుగేళ్లుగా చెప్పిన కథలే మళ్లీ చెబుతున్నారని విమర్శించారు.

గుజరాత్ రాష్ట్రంతో సీమెన్స్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది.. దాన్ని అధ్యయనం చేసి ఏపీ ఒప్పందం కుదుర్చుకుందని పేర్కొన్నారు. గుజరాత్ సహా ఆరు రాష్ట్రాల్లో సీమెన్స్ ఒప్పందాలు కుదుర్చుకుందని తెలిపారు. సీమెన్స్ వ్యవస్థపై జీఎస్టీ విషయంలో ఆరోపణలు వచ్చాయన్నారు.170కు పైగా దేశాల్లో సీమెన్స్ సంస్థ కార్యకలాపాలు ఉన్నాయని తెలిపారు. సీమెన్స్ చంద్రబాబు బినామీ సంస్థ అన్నట్టు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధారాల్లేకుండా ఆరోపణలు చేస్తే కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు.

### మోదీ ప్రియమైన ప్రధాని కాదు

# పిరమైన ప్రధాని

తొర్రూర్/మహబూబాబాద్, మార్చి 8 (మనం న్యూస్): నరేంద్ర మోదీ ప్రియ మైన ప్రధాని కాదని.. పిరమైన ప్రధాని అంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వ కుంట్ల తారకరామారావు సెటైర్లు వేశారు. తొర్రూరు సభలో మంత్రి కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. 'రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి గా పని చేసేవారెవరైనా చెప్పమంటే రెండు గంటలు చెప్పేదమ్ముంది మాకు. ఏ ఊరికి వెళ్లినా ఏం చేశామో చూపెట్టేందుకు సాక్ష్యా లు ఉన్నయ్. కండ్ల ముందర కనిపించే సౌలత్లు ఉన్నయ్. మనతో పాటే కేంద్రంలో అక్కడో ప్రభుత్వం వచ్చింది నరేంద్ర మోదీ నాయకత్వంలో.. ఇవాళ తెలంగాణ ఏ ము న్సిపాలిటీలో ఏం చేశామ్.. ఏ ఊళ్లో ఏం చేశామ్.. ఏ కులానికి, ఏ మతానికి, విద్యార్థులకు, రైతులకు ఏం చేశామ్.. చెప్ప మంటే చెప్పే సత్తా మాకుంది.మరి కేంద్రం లో అధికారంలోకి వచ్చిన ప్రధాని, ఆయన పార్టీకి, నేతలకు సత్తా ఉండాలి కదా? తెలంగాణ ఆడబిడ్డలకు ఏం చేశారు? తెలంగాణ గిరిజను లకు ఏం చేశారు? తెలంగాణ రైతులకు ఏం చేశారు? తెలంగాణలోని ఏ వర్గానికి ఏం చేశారో చెప్పే సత్తా వారికి ఉన్నదా? వరంగల్కు వచ్చిన సమయంలో ప్రధాని అందరి జన్ధన్ ఖాతాలు తెరిస్తే ధనాధన్ రూ.15 లక్షలు వేస్తామని చెప్పారని, మరి అందరికి రూ.15లక్షలు వచ్చాయా? మరి కేసీఆర్ ఇచ్చిన రైతుబంధు వచ్చిందా? నాకు ఓటేస్తే ప్రధాని అయ్యాక ఐదారేళ్లలోనే రైతుల ఆదాయం డబుల్ చేస్తా? అన్నడు.. మరి రైతుల ఆదాయం డబుల్ అయ్యిందా? నిన్నగాక మొన్న ఓ టమాట రైతు దిగుబడి అమ్మితే అంతాపోంగా రూ.2 లాభం వచ్చింది' అని తెలిపారు.

**ఏం చేశావయ్యా మోదీ ఎనిమిదేళ్లలో అంటే..**

'స్విస్ బ్యాంకుల్లోని నల్లధనం తెచ్చి పేదలకు పంచుతానని మోదీ చెప్పారని, మరి పంచాడా? రూ.15లక్షలు ఎవరి ఖాతాలో పడ్డయ్ ? 'ఈ పైసలన్నీ ఆయన దోస్తు ఖాతాలో వేసిండు. అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వన్ నేషన్ వన్ రేషన్, వన్ నేషన్.. వన్ ట్యాక్ అన్నడు.. ఇప్పుడు కొత్తగా వన్ నేషన్ వన్ ఫ్రెండ్ తీసుకువచ్చిండు. మొత్తం దోస్తుకు దో చిపెడుతున్నడు. శ్రీలంకకుపోయి పైరవీలు చేసి వాళ్ల దోస్తుకు ప్రాజెక్టు ఇవ్వాలని చెప్పి.. గవర్నమెంట్ అని నమ్మబలికి అదానీకి రూ.6వేలకోట్లు ఇచ్చుడు.. అందులో నుంచి బీజేపీలోకి తెచ్చుకున్నడు. ఆ దొంగ సొమ్ము తోని బీజేపీ ఎమ్మెల్యేలు కొనుడు, ప్రభుత్వాలను కూల్చడం, పార్టీలను చీలుస్తున్నది. ఇదీ మోదీ నీతి. ఏం చేశావయ్యా మోదీ ఎనిమిదేళ్లలో అంటే.. చెప్పేందుకు ఏం లేదు. ఆకాశంలో అప్పులున్నయ్. మోదీ వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్ ధర రూ.400 ఉండే, ఇవాళ్ల రూ.1200కు చేరింది. ఆయన దేశంలో ఉన్నవారంతా పిచ్చోళ్లు అనుకుంటున్నడు. రూ.400 సిలిండర్ను రూ.1200 చేసినా నాకు కర్రుకాల్చి వాత పెడుతలేరు.. రూ.400 నుంచి రూ.4వేలు చేసినా నన్ను ఏం చేయలేరు.. వీళ్లతోని ఏం కాదు అని అనుకుంటున్నరు' అని విమర్శించారు.

**ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్కు తీసుకుపోయిండు..**

'ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ పెడుతామని చెప్పి.. గుజరాత్కు తీసుకుపోయిండు. గుజరాత్లో రూ.20వేలకోట్లతో కోచ్ ఫ్యాక్టరీ పెట్టుకుంటున్నడు. బయ్యారం ఉక్కు కర్మాగారం పెడుతామని చెప్పి మాట ఇచ్చి పెట్టారా? ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ పెడుతామని పెట్టిండా? ఆలోచన చేయాలి. కేవలం హిందూ, ముస్లింల పంచాయితీలు పెట్టిండు. మతపరమైన మంటలు పెట్టి పనికిరాని పంచాయితీలు పెట్టి, మాటలు చెప్పి ఓట్లు వేయించుకోవడం తప్ప చేసిన ఒక్క పని లేదు. సిలిండర్ ధర పెంచినోడు. ఇవాళ నేను సర్కారు దవాఖానకే పోతా.. అక్కడ ప్రసూతి అయితేనే మేనమామ కేసీఆర్ ఇచ్చే కేసీఆర్ కిట్ వస్తది అనే పరిస్థితి వచ్చింది' అన్నారు.

**కేసీఆర్ను కాపాడుకుందాం..**

'అంగన్వాడీకి వెళ్తే ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం, పెరిగి పాఠశాలకు వెళ్తే సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, హాస్టల్కు వెళ్తానంటే భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా వెయ్యి గురుకుల పాఠశాలల్లో 6లక్షల మంది విద్యార్థులకు విద్యనందిస్తున్నాం.రాబోయే ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్రావుకు సిరిసిల్ల కంటే ఎక్కువ మెజారిటీ తీసుకు రావాలని సవాల్ విసురుతున్నా'నన్నారు కేటీఆర్.

**దేశంలోనే అత్యుత్తమ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు : కేటీఆర్**

దేశంలోనే అత్యుత్తమ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తొర్రూరులో మహిళా దినోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20వేల మంది మహిళలతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తొర్రూరులో సభ పెడుతున్నాం రావాలని ఆహ్వానించారు. వడ్డీ లేని రుణాలు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చే రూ.750కోట్లు, అభయహస్తానికి సంబంధించిన రూ.545కోట్ల తొర్రూరు మహిళ సాక్షిగానే ఇస్తాను అని చెప్పారు. త్రీస్టార్, ఫోర్స్టార్ పేరుతో జిల్లాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్, రేటింగ్స్ వచ్చాయి. పంచాయతీరాజ్ శాఖతోనే ర్యాకులు వస్తాయి. త్రీస్టార్, ఫోర్స్టార్లో ఒకటి నుంచి ఆరు ర్యాంకులకు అవార్డులు ఇస్తే.. ఇందులో నాలుగు జిల్లాలు తెలంగాణావే ఉన్నయ్. పల్లె ప్రగతి కార్యక్రమంలో రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో పంచాయతీరాజ్ శాఖ అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతున్నది. గ్రామస్థాయి వార్డు సభ్యుడు, కార్యదర్శి నుంచి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు అందరూ సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు పని చేస్తున్నందుకే అవార్డులు వస్తున్నయ్' అన్నారు కేటీఆర్.

## మహిళలకు కేసీఆర్ గొప్ప కానుక ఆరోగ్య మహిళా పథకం

కరీంనగర్ బ్యూరో, మార్చి 8 (మనం న్యూస్): మహిళా దినోత్సవం రోజున సీఎం కేసీఆర్ మహిళలకు అందిస్తోన్న మరో గొప్ప కానుక ఆరోగ్య మహిళ పథకం అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బుట్టి రాజారాం కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ పథకాన్ని ఆయన లాంఛ నంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల కష్టాలు తీర్చేందుకు అనేక పథకాలు తెచ్చిన ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు. మిషన్ భగీరథ, ఆడపిల్లల కోసం రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభించామని, గర్భిణుల కోసం ఆరోగ్య లక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని, మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, ఆడపిల్లల పెళ్లి కోసం కళ్యాణ లక్ష్మి పథకాలు చేపడుతున్నామన్నారు. మహిళలు తాము పడుతున్న ఆరోగ్య సమస్యలు బయటకు చెప్పుకోవడానికి బిడియ పడుతుంటారని, కొందరు ఆర్థిక ఇబ్బందులు, ఆసుపత్రిలోని మగ డాక్టర్లకు సమస్యలు చెప్పుకోలేక హాస్పిటల్ కు వెళ్ళడమే మానేశార న్నారు. ఇలాంటి వారికోసమే ఆరోగ్య మహిళ పథకమని, ఇందులో మహిళలు సాధారణంగా ఎదుర్కొనే ఎనిమిది రకాల వైద్య సేవలు అం దుతాయని తెలిపారు. ఇకపై మహిళ వైద్యులతో, మహిళ సిబ్బందితో 'ఆరోగ్య మహిళ' పేరుతో బుధవారం నుండి వంద ఆస్పత్రుల్లో ప్రారంభి స్తున్నామని తెలిపార. ఆసుపత్రుల సంఖ్యను దశలవారీగా పెంచుతామని, ప్రతి మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వంద ఆస్పత్రుల్లో మహిళల కోసం ప్రత్యేక పరీక్షలు చేసి మం దులు, వైద్యం ఉచితంగా అందిస్తామన్నారు . సర్జరీలు, ఇతర అడ్వాన్సు డు వైద్య పరీక్షల కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు హరీష్రావు తెలిపారు. తల్లి బాగుంటేనే కుటుంబం బాగుంటుందన్న ఆశయంతో ఈ పథకం ప్రారంభిస్తున్నామ న్నారు. రాబోయే రోజుల్లో ఆరోగ్య మహిళ ఆస్పత్రుల సంఖ్య పెంచుతామన్నారు. మహిళలంతా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీరామనవమి తర్వాత మహిళల కోసం న్యూట్రిషన్ కిట్ పథకం ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే కేసీఆర్ కిట్ ప్రసవించిన మహిళకు ఇస్తున్నామన్నారు. పోషకాహారంతో కూడిన న్యూట్రిషన్ కిట్ గర్భిణులకు ఇవ్వబోతున్నామన్నారు . అనంతరం జిల్లా ప్రధాన ఆస్పత్రిలో 3.14 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య మహిళ ప్రాంగణం, పిసిఒడి, ఫ్యామిలీ ప్లానింగ్ ఇన్ ఫెర్టిలిటీ వార్డ్, 80 లక్షలతో డయాగ్నస్టిక్ రేడియా లజీ, మాతా శిశు సంరక్షణ కేంద్రం మూడో అంతస్తులో 6.25 లక్షలతో ఏర్పాటుచేసిన అదనపు పడకలు, 23.75 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్వేతా మహంతి, నగర మేయర్ సునీల్ రావు, శాసనసభ్యులు రసమయి బాలకిషన్,సుంకే రవిశంకర్ జి ల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండా శ్రీనివాస్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు అదరపు గరిమగర్వాల్ జిబి శ్యాం ప్రసాద్ లాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, అసిస్టెంట్ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవీని మధు చైర్మన్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరి శంకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జువేరియా, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సుబ్బెండెంట్ రత్నమాల కమిషనర్ సేవా ఇస్లావత్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా 5జీ విస్తరణ

న్యూఢిల్లీ, మార్చి 8: ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో తన 5జీ సేవల్ని శరవేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు నగరాల్లో 5జీ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చిన జియో.. తాజాగా హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మరో 13 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని 27 నగరాల్లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రకటించింది. దీంతో ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 331 నగరాలు/పట్టణాల్లో 5జీ సేవలను తీసుకొచ్చినట్లు టెలికం దిగ్గజం వెల్లడించింది. తాజాగా ఈ సేవలు అందుబాటులోకి వచ్చిన పట్టణాల జాబితా తెలంగాణలోనే అత్యధికం ఉండటం విశేషం. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, జమ్మూకశ్మీర్, మహారాష్ట్ర, పంజాబ్, ఉత్తర్ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్లోని అదనంగా మరో 27 నగరాల్లో 5జీ సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు జియో తెలిపింది. కొత్తగా సేవలు ప్రారంభించిన ఆయా నగరాలు/పట్టణా జాబితాలో ఏపీలో తాడిపత్రి, తెలంగాణలోని జగిత్యాల, కోదాడ, కొత్తగూడెం, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, తాండూరు, జహీరాబాద్ ఉన్నాయి. అలాగే, భాటపర (ఛత్తీస్గఢ్), అనంత్నాగ్ (జమ్మూకశ్మీర్), కర్ణాటకలోని భద్రావతి, దొడ్డబళ్లాపూర్, చింతామణి, రామనగర; కేరళలోని చంగస్సీ, కొడుంగల్లూర్, మువతుపుళ ఉండగా.. కట్ని ముర్వారా (మధ్యప్రదేశ్), సతారా (మహారాష్ట్ర), పఠాన్కోట్ (పంజాబ్), కోవిల్పట్టి, పొల్లాచి (తమిళనాడు; రాంపూర్ (ఉత్తర్ప్రదేశ్); కాశీపూర్, రామ్నగర్ (ఉత్తరాఖండ్), బంకురా (పశ్చిమబెంగాల్) ఉన్నాయి. ఆయా నగరాల పరిధిలోని వినియోగదారులు జియో వెల్కమ్ ఆఫర్ను వినియోగించుకోవచ్చని తెలిపింది. ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండానే 1జీబీపీఎస్ కంటే ఎక్కువ వేగంతో అపరిమిత డేటాను వాడుకోవచ్చని పేర్కొంది. 2023 నాటికల్లా దేశవ్యాప్తంగా జియో 5జీ సర్వీసుల్ని అందుబాటులోకి తీసుకురానున్నట్టు రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. జియో ట్రూ 5జీ టెక్నాలజీ ప్రయోజనాలను ప్రతి వినియోగదారుడికీ అందించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. 2023 డిసెంబర్ నాటికి ఈ సేవలు ప్రతి పట్టణం/నగరంలో అందుబాటులోకి తీసుకురానున్నట్టు పేర్కొన్నారు. జియో అధికారిక వెబ్సైట్లో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం, అనకాపల్లి, మచిలీపట్నం, అనంతపురం, భీమవరం, చీరాల చిత్తూరు, ఏలూరు, గుంతకల్, గుంటూరు, హిందూపూర్, కడప, కాకినాడ, కర్నూలు, మదనపల్లి, నంద్యాల్, నరసరావుపేట, నెల్లూరు, ఒంగోలు, ప్రొద్దుటూరు, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, తెనాలి, తిరుమల, తిరుపతి, విజయవాడ, విజయనగరంలలో జియో 5జీ సర్వీసులు ఉన్నాయి. తాజాగా తాడిపత్రిలో సర్వీసులు మొదలైనట్టు ఆ సంస్థ ఈరోజు ప్రకటించింది. ఇకపోతే తెలంగాణ విషయానికి వస్తే ఇప్పటివరకు హైదరాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్నగర్, మంచిర్యాల, నల్గొండ, నిజామాబాద్, రామగుండం, వరంగల్ నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండగా.. తాజాగా హోలీ సందర్భంగా రాష్ట్రంలో మరో 8నగరాలకు (జగిత్యాల, కోదాడ, కొత్తగూడెం, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, తాండూరు, జహీరాబాద్) ఈ సేవల్ని విస్తరించడం విశేషం.

## అగ్రి గోల్డ్పై అప్పుడలా.. ఇప్పుడిలా..?

(మొదటిపేజీ తరువాయి)

ఆ తర్వాత ఒక్కరికి కూడా బాండ్లు పరిష్కారం కాలేదు అన్నారు సోము వీర్రాజు.. అగ్రి గోల్డు బాధితులు సుమారు 14 లక్షల మంది తమ బాండ్లకు ఎప్పుడు నగదు పరిష్కారం జరుగుతుంది అని ఎదురుచూస్తున్నారు.. విచిత్రమేమంటే అగ్రిగోల్డు సంస్థ నడుపుతున్న ఇతర సంస్థలు యధావిధిగా నడుస్తున్నాయి.. వాటి జోలికి ప్రభుత్వం వెళ్లడం లేదని ఆరోపించారు. మరో వైపు అగ్రిగోల్డులో నగదు మదుపు చేసి బాండ్లు తీసుకున్న వారి సమస్యలపై మీ ప్రభుత్వం నోరుమెదపడం లేదు? ఎందుకు? అని లేఖలో నిలదీశారు బీజేపీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు.

## ఏపీలో ప్రతీ పథకంలోనూ మహిళలకే పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వంపై, సీఎం జగన్మోహన్రెడ్డి పైనా కొమ్మినేని ప్రశంసలు గుప్పించారు. ఏపీ ప్రభుత్వం మహిళల కోసం ఎంతో చేస్తోంది. మహిళలకు సీఎం జగన్ అన్ని రంగాల్లో పెద్దపీట వేశారు. రాజకీయంగా ఎంతో ప్రాధాన్యం కల్పించారు. మార్కెట్ యార్డు పదవులను సైతం మహిళలకు కేటాయించడం చరిత్రలో ఇదే తొలిసారి అని కొమ్మినేని తెలిపారు. ఇక ఐఅండ్పీఆర్ కమీషనర్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిజం వృత్తి అంటేనే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని, మహిళలు ఆ సవాళ్లను ఎదుర్కొని రాణించడం సంతోషంగా ఉందని అన్నారు. అలాగే.. ఏపీలో సీఎం జగన్ మోహన్ రెడ్డి మహిళలకు అధికప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. ''ప్రతీ పథకంలోనూ మహిళలకే పెద్దపీట వేస్తున్నారు. 30 లక్షల ఇళ్ల పట్టాలు మహిళల పేరిట ఇచ్చారు అని పేర్కొన్నారు. అలాగే.. మహిళా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం అని హామీ ఇచ్చారాయన. ఈ సందర్భంగా.. వీరిరువురు ప్రెస్ అకాడమీ తరపున పలువురు మహిళా జర్నలిస్టులను సత్కరించారు.

## అధికారులపై మేయర్ ఆగ్రహం

హైదరాబాద్, మార్చి 8 (మనం న్యూస్): జీహెచ్ ఎంసీలో నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రా ల జారీ వ్యవహారం కల కలం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఏం జరి గిందన్న అంశంపై జీహెచ్ ఎంసీ మేయర్, కమిషనర్, ఉన్నతాధికారులతో రెండున్నర గంటల పాటు సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎంహెచ్వో, స్టాటిస్టికల్ అధికారులపై మేయ ర్ విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్ కుమార్ మాట్లాడుతూ.. ఆర్డీవో ప్రొసీడింగ్స్ లేకుండా మంజూరైన 21వేల బర్త్, డెత్ సర్టిఫికెట్లు గుర్తించామన్నారు. రద్దు చేసిన జనన, మరణ ధ్రువీకరణ సర్టిఫికెట్ల దరఖాస్తు దారులందరికీ నోటీసులు ఇస్తామన్నారు.''వీరందరికీ త్వరలోనే మొబైల్ ద్వారా సమాచారం అందిస్తాం. వారు తమ దరఖాస్తులను మళ్లీ అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. మొత్తం 15 మీసేవా కేంద్రాల్లో ఈవిధమైన సర్టిఫికెట్లు అప్లోడ్ అయినట్టు గుర్తించాం. ఈ వ్యవహారంపై మీసేవా విభాగంతో పాటు పోలీసు శాఖకు ఫిర్యాదు చేస్తాం. జనన, మరణ ధ్రువీకరణపత్రాల జారీ విభాగంలో 12 మంది ఆపరేటర్ల నియామకం రోస్టర్ విధానంలో జరగలేదు. సీఎంహెచ్వో, స్టాటిస్టికల్ అధికారులకు ఇంటర్వ్యూ చేసే అధికారం లేదు. దానిపై విచారణ చేస్తాం. 2021 జులై నుంచి ఆన్లైన్ విధానం ప్రారంభించిన తర్వాత 4.30లక్షలకు పైగా జనన, మరణ ధ్రువపత్రాలు మంజూరు చేశాం.

## దళిత బంధు కాస్త బీఆర్ఎస్ బంధుగా మారింది

మహబూబ్నగర్, మార్చి 8, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్తులు తరిగాయని కల్వకుంట్ల కుటుంబ ఆస్తులు మాత్రం పెరిగాయని కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మాత్యులు కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబానికి ఆపదొస్తే తెలంగాణ సమాజానికి ముడి పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. తొమ్మిదేళ్లుగా తెలంగాణను దోచుకున్నది చాలదన్నట్టు, ఢిల్లీలో దోస్తీ కట్టి లిక్కర్ కుంభకోణానికి తెర తీసింది ఎవరని అన్నారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ అసెంబ్లీలో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా పాలన కొనసాగించి నేడు మహిళా బిల్లు గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు అల్లినట్టు ఉందన్నారు. నరేంద్ర మోడీ 2014 అధికారంలోకి వచ్చిన నాడు దేశంలో మహిళల కంటే పురుష జనాభా ఎక్కువ ఉండేది అది గుర్తించిన ప్రధాని నరేంద్ర మోడీ బేటి బచావో బేటి పడావో అనే పథకంతీసుకు వచ్చారన్నారు.దాని ద్వారా మారుమూల ప్రాంతాలకు సైతం ఆడబిడ్డలు విద్యను అభ్యసించే దిశగా పాలన కొనసాగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర మంత్రివర్గంలో మహిళల స్థానం పెరిగిందన్నారు. ఈరోజు దేశ రక్షణ రంగంలో వాయుసేన యుద్ధ విమానాల విభాగానికి ఒక మహిళ నేతృత్వం వహించడం గర్వకారణమన్నారు. నరేంద్ర మోడీ అట్టడుగు వర్గాలను సైతం గుర్తించి ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిగా జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 10% గిరిజన రిజర్వేషన్ చేస్తానని మాయ మాటలు చెప్పి మోసం చేశారన్నారు. మొట్టమొదటిగా దళిత ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి దళిత సామాజిక వర్గాన్ని వెన్నుపోటు పొడిచారన్నారు. దళిత విద్యార్థులకు నేడు స్కాలర్షిప్లు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రానికి దళిత విద్యార్థుల జాబితాను సరైన సమయంలో పంపకపోవడం వల్ల 300 కోట్ల రూపాయలు పేద దళిత విద్యార్థులకు అందకుండా పోతున్నాయని అన్నారు. దళిత బంధు ఈరోజు టీఆర్ఎస్ బంద్ గా మారిందన్నారు. రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానని చెప్పిన మాట ఏమైందని ఆయన ప్రశ్నించారు. ధరణి పేరుతో భూమి దోపిడీ జరుగుతుందన్నారు. శాసనసభ సమా వేశాలలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పై సంక్షేమ పథకాలపై చర్చించడం లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని తిట్టడానికే సమావేశాలు జరుపుతున్నారు అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. పోలీసు వ్యవస్థను ఉపయోగించుకొని రాష్ట్రవ్యాప్తంగా భూముల సెటిల్మెంట్లు చేసుకుంటున్నారని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబ పాలన నుంచి విముక్తి కల్పించి గుణాత్మకమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజాస్వామ్య పాలన బిజెపి అందిస్తదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఐఏఎస్ , ఐపీఎస్ లకు స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆయన అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలో గవర్నర్ వ్యవస్థ ఒకటని, అలాంటి గవర్నర్ ఒక మహిళ అని చూడకుండా అవమానం చేస్తూ మంత్రులు మాట్లాడడం బాధాకరమన్నారు. పేదోడికి రోగం వస్తే మరణమే శాసనంగా మారిందన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీని తిట్టేందుకు ఆ డబ్బులను పంజాబ్ ,హర్యానా, ఢిల్లీ, మహారాష్ట్ర, రాష్ట్రాలలో ఖర్చుపెడుతున్నారన్నారు. ఢిల్లీ లిక్కర్స్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత తప్పు చేయకుంటే ఎందుకు తమ సెల్ ఫోన్లను పగలగొట్టారో చెప్పాలన్నారు. తమపై వచ్చిన ఆరోపణలను నిరూపించుకోవాల్సింది పోయి, తెలంగాణ సభ్య సమాజానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తప్పు చేస్తే సొంత కొడుకును సైతం క్షమించని సమాజం తెలంగాణ సమాజం అన్నారు. తెలంగాణలో మేము సైతం ఉన్నామని వారన్నారు. మరి మిగతా వారికి ఈడీ సామాన్ ఎందుకు ఇస్తలేదో అర్థం చేసుకోవాలని తప్పు ఎవరు చేసినా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని వారన్నారు. ఈ పత్రిక సమావేశంలో రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజా రెడ్డి, నాయకులు ఎగ్గని నర్సింలు , ఎన్ పీ వెంకటేష్ , శ్రీ వర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కృష్ణ వర్ధన్ రెడ్డి, పాండురంగారెడ్డి, అచ్చుగట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డిని గెలిపించండి

**-ప్రచారం చేస్తున్న మాజీ జడ్పీ చైర్మన్**



బంగారు పాల్యం, మార్చి 8, మనం న్యూస్ : ఈనెల 13వ తేదీ. ప్రకాశం. నెల్లూరు. చిత్తూరు లో జరుగు ఎమ్మెల్సీ ఎన్నికలు వైయస్సార్ పార్టీ తరపున ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నశ్యాం ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని బంగారుపాళ్యం మండలంలోని టేకుమంద. కీర మంద. కోదల మడుగు. సామసేను మెట్ట. రాగి మాను పెంట. గ్రామ సచివాలయంలో పరిధి నందు ప్రచార కార్యక్రమాన్ని గెలిచారు మండలంలోని వైయస్సార్ పార్టీ కార్యకర్తలు భారీగా గ్రామాల్లో తరలి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను సచివాలయం సిబ్బందికి తెలియజేస్తూ ఈనెల 13వ తేదీన జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్యాం ప్రసాద్ రెడ్డికి ఓటు వేసి గెలిపించే విధంగా చూడాలని తెలియజేశారు. బుధవారం మాజీ జడ్పీ చైర్మన్ రాయదుర్గ నియోజకవర్గం పరిశీలకుడు ఎం బి కుమార్ రాజా. మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు.పూతలపట్టు శాసనసభ్యులు యమ్ .య. బాబు బాబు గారి సూచనా మేరకు తూర్పు రాయలసీమ పట్టభద్రుల యమ్ .యల్.సి అభ్యర్థి శ్యామప్రసాద్ రెడ్డి గారి కి మద్దతు గా సచివాలయల పరిధి నందు ప్రచారం నిర్వహిస్తున్న మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి గారు జిల్లా పరిషత్ మాజి చైర్మన్ కుమార్ రాజా గారు అమరావతి గారు వైస్ యమ.పీ .పీ శిరీష్ రెడ్డి గారు దొరస్వామి జెడ్.పీ.టి.సి సోమశేఖర్ మార్కెట్ కమిటి చైర్మన్ నారే సోమశేఖర్ సింగల్ విండో చైర్మన్ దత్తు రెడ్డి గారు వైస్ యమ.పీ.పీ జయకుమార్ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ అమర్నాథ్ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ రెడ్డప్ప ప్రకాష్ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ మహేంద్ర తోట శ్రీ హరి గోవిందస్వామి రవి రమేష్ ప్రతాప్ బాలయ్య దేవేంద్ర భరత్ బాలాజీ బాబు బలిజపల్లి భాస్కర్ మరియు నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుప్పం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా చింతపుడి రామచంద్ర



కుప్పం, మార్చి 8, మనం న్యూస్: నేడు స్థానిక ఆర్ పేట ఉన్నత పాఠశాల నందు జరిగిన ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) కుప్పం నియోజకవర్గస్థాయి సమావేశం నందు కుప్పం మండలం దాసేగౌనూరు ఉన్నత పాఠశాల నందు తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న శ్రీ చింతపుడి రామచంద్ర ని కుప్పం నియోజకవర్గ కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు శ్రీ నంబూరి మంజునాథ్ గుప్తా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించి ఏకీకృత సర్వీస్ రూల్ అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీ మేకల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏ పి యు ఎస్ బలపరిచిన దేశభక్తులైన, సేవా భావం కలిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ కట్టుబోయిన బ్రహ్మానందం గారిని మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ సన్నారెడ్డి దయాకర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.సోదరీ మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు ఈ సమావేశంలో రాష్ట్ర మీడియా కార్యదర్శి శ్రీ అడపాల శ్రీధర్ , జిల్లా సహాధ్యక్షులు శ్రీ జు జానకిరామ్ , జిల్లా కార్యదర్శి శ్రీ రజనీ కుమార్ , జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ డి మధు, ఆపస్ నాయకులు జాన్సన్,సురేంద్ర, బిల్లప్ప, మహేష్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలిపించండి



బంగారుపాలెం, మార్చి 8, మనం న్యూస్: 13వ తేదీ తేదీ జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రకాశం. నెల్లూరు. చిత్తూరు లో వైయస్సార్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డి గెలిపించాలని బుధవారం నుంచి పంచాయతీ కన్వీనర్ చంద్ర రెడ్డి. మొగిలి రెడ్డి రెడ్డి. పలువురు వైఎస్ఆర్ పార్టీ నాయకులుపంచాయతీలో తిరిగి 13వ తేదీ జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థిని శ్యాం ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని తెలిపారు. అలాగే వైఎస్ఆర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టే ఘనత మన ముఖ్యమంత్రికేదక్కిందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## జై కిసాన్ కంపెనీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



వి కోట, మార్చి 8, మనం న్యూస్: జై కిసాన్ కంపెనీ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అగ్రికల్చర్ ఏవో రాజ్యలక్ష్మి గారు పాల్గొని మహిళ రైతులు ఎదుర్కొన్నటువంటి సమస్యలపై చిన్నతనంలో తల్లిదండ్రులు పిల్లలకు నేను చేయకూడదు ప్రతి ఆడపిల్ల చదువుకోవాలని సూచించడం జరిగింది అదేవిధంగా వ్యవసాయంలో కొన్ని మెలకువలు సూచించారు అన్ని రంగాలలోనూ మహిళలు ముందుండాలని సూచించారు ఈ కార్యక్రమంలో జువారి కంపెనీ చిత్తూరు జిల్లా మేనేజర్ పవన్ కుమార్ యాలకులు పంచాయతీ ఎంపీటీసీ విజయశాంతి కృష్ణ గౌడ్ ఫీల్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



పాకాల, మార్చి 8, మనం న్యూస్: కెఎన్ఆర్ తిరుమల ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గాదంకి టోల్ ప్లాజా వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చంద్రగిరి ఏరియా ఆసుపత్రి డాక్టర్ శ్రీమతి స్పందనను సత్కరించడం ద్వారా కార్యక్రమం ప్రారంభమైంది. కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. తనను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కుటుంబం మరియు సమాజం కోసం తమ జీవితాన్ని అంకితం చేసే మహిళలందరూ గౌరవించబడాలని, మహిళలు తమ ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 40 మంది సిబ్బందికి ఆమె బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు సిబ్బందిపాల్గొన్నారు.

# మహిళల నిర్ణయాలను మనం గౌరవించాలి

**- జిల్లా కలెక్టర్**





తిరుపతిటౌన్,మార్చి 8, మనం న్యూస్: భారతదేశంలో వేద కాలం , పురాణ కాలాలలో మహిళలు అన్ని రంగాలలో గౌరవింపబడే వాళ్ళని, మధ్యయుగంలో మహిళల ప్రాధాన్యత తగ్గడం , అనంతరం మనకు స్వాతంత్రం వచ్చిన తరువాత బిఆర్ అంబేద్కర్ సమానత్వం కోసం రాజ్యాంగంలో అనేక ఆర్టికల్స్ మహిళల కోసం సమానత్వం కల్పించడంతో పురాణ , వేద కాలం నాటి మహిళలకు వున్న గౌరవం నేడు మహిళలకు దక్కుతున్నదని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం ఉదయం స్థానిక న్యూ బాలాజీ కాలనీలో మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఎంప్లాయిస్ మహిళా విభాగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య విషయాలపై దృష్టి పెట్టాలని అప్పుడే విద్యలోనూ, ఆర్థికంగా కుటుంబం , సమాజం బల పడుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడి ఇంటికే పరిమితం కాకుండా ఇంటి పనులతో పాటు ఆర్థిక కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల పని భారం పెరుగుతుందని అందుకే తప్పనిసరి మొదటి ప్రాధాన్యత మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని అన్నారు. తిరుపతి జిల్లా ఏర్పడిన 9 నెలల కాలంలో మెడికల్ రికార్డుల మేరకు జిల్లాలో రెండింత 3 వంతు అంటే దాదాపు 12 లక్షల మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయని గుర్తించడం జరిగిందని, అందులో మహిళ లు 45 సంవత్సరాల పైబడిన వారికి 80% మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయని అన్నారు. ఆసుపత్రుల్లో వైద్యం కోసం వస్తున్న వారు రెండు , మూడు దశలలో రావడం జరుగుతున్నదని అది ప్రమాద స్థాయి అన్నారు. మొదటి దశలోనే గుర్తించడానికి తిరుపతి జిల్లా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి , సంవత్సరములోపు పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించామని ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మొదట పైలెట్ ప్రాజెక్టుగా తిరుపతి , విశాఖపట్నం లను ఎంపిక చేసిందని త్వరలో కార్యచరణ అమలు కానున్నదని అన్నారు. అన్ని శక్తులు మహిళల్లో ఉన్నాయని గ్రహించాలని పిల్లలకు భయం కాదు గౌరవం నేర్పించాలని రేపటి తరానికి ఆదర్శంగా నిలిచేలా అన్ని రంగాల్లో అంటే క్రీడా విద్య వైద్య సాంకేతిక ఐటి లో సమానత్వం కల్పించాలని అన్నారు. ప్రస్తుత ప్రధాన సమస్య మహిళలలో గర్భిణీ స్త్రీలలో అధిక రక్తహీనత ఉందని తప్పనిసరి ప్రభుత్వం అందిస్తున్న గోరుముద్ద పౌష్టికాహారం వంటివి పొంది బయటపడాలని సూచించారు. బాల్యవివాహాల వల్ల 16 సంవత్సరాల లోపు గర్భవతులు హై రిస్క్ గర్భవతులుగా నమోదవుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లో బాల్యవివాహాలు వద్దని , దాచిపెట్టరాదని తల్లిదండ్రులకు సూచిస్తున్నామని అన్నారు. గత నాలుగు నెలలలో హై రిస్క్ గర్భవతులను ప్రసవ సమయానికి ఏడు రోజులు ముందే ప్రభుత్వమే ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించడం వల్ల మరణాలు లేవని శుభపరిణా మమని అన్నారు.మహిళలను ప్రోత్సహించే కార్యక్రమాలు తరచు నిర్వహించేలా డిఆర్డిఏ ,మెప్మా , ఐసిడిఎస్ సంయుక్తంగా నిర్వహించా లని సూచించారు.మొదట గా అంతర్జాతీయ మహాళా దినోత్సవ వేడుక ల సందర్భంగా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి వారికి క్యాబ్స్ తో ఫోటో ఫ్రేమ్ మహిళల అద్భుత బహుమతితో స్వాగతం పలికారు.సమావేశ అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రశంసా పత్రాలను అందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘాల నాయకులు ఉద్యోగులు, శాంతి దుర్గ , ప్రసాద్ రావు, రాధమ్మ , జ్యోతి , డాక్టర్ ప్రసన్న, శశికళ ,నాగేశ్వరరావు, లక్ష్మీపతి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# భారతీయ సంస్కృతిలో మహిళకు పూజనీయ స్థానం

**- శ్రీ మాతా రమ్యానంద భారతి స్వామిని**

**- మహతిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**- డా. కె.రాజేశ్వరిమూర్తికి శ్రీ పద్మావతి విద్యాప్రకాశిని అవార్డు**

**- ముగ్గురికి పద్మావతి అవార్డులు ప్రదానం**







తిరుపతి (టీటీడీ), మార్చి 8, మనం న్యూస్: భారతీయ సంస్క ృతిలో మహిళకు పూజనీయ స్థానం ఉందని, ఇక్కడ అణువణువునా స్త్రీ తత్వం ఇమిడి ఉందని రాయలచెరువులోని శ్రీ శక్తి పీఠం పీఠాధీశ్వరి శ్రీ మాతా రమ్యానంద భారతి స్వామిని తెలియజేశారు. టిటిడి ఆధ్వర్యంలో తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ మాతా రమ్యానంద భారతి స్వామిని అనుగ్రహ భాషణం చేస్తూ మహిళకు దక్కుతున్న ప్రాధాన్యత దృష్ట్యా భారతదేశంలో ప్రతిరోజు మహిళా దినోత్సవమేనని అన్నారు. మహిళా మూర్తి అయిన శ్రీ వకుళామాతకు ఇచ్చిన మాట కోసం శ్రీవారు కలియుగంలో అవతరించి భక్తులను రక్షిస్తున్నారని చెప్పారు. మహిళకు విద్య, వాక్ శక్తి, ఆరోగ్యం, ఆత్మబలం, పరాక్రమం లక్షణాలు ఉండాలని వేదాల ద్వారా తెలుస్తోందన్నారు. మానవశక్తికి దైవశక్తి తోడైతే అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతామన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం అరగంట పాటు ధ్యానం లేదా జపం చేయాలని చెప్పారు. తద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతంగా తయారవుతారని తెలియజేశారు. జేఈవో శ్రీమతి సదా భార్గవి మాట్లాడుతూ, మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యంతోనే భారతదేశానికి అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తోందన్నారు. మహిళాశక్తిని జాగృతం చేయడానికే ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారని చెప్పారు. స్త్రీ చైతన్య స్వరూపమని, మహిళ ద్వారా కుటుంబం, తద్వారా సమాజం చైతన్యవంతం అవుతాయన్నారు. టీటీడీ లో 1542 మంది మహిళా ఉద్యోగులు చక్కగా పనిచేస్తున్నారని, వీరి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. మహిళా ఉద్యోగులకు క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు ఇటీవల మూడు రోజులపాటు కార్యక్రమం నిర్వహించామన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామన్నారు. మహిళకు అవమానం జరిగితే యుద్ధం ప్రారంభ మవుతుందని గీతోపదేశంలో శ్రీకృష్ణుడు చెప్పిన మాటలను అందరికీ వినిపించారు. జేఈవో శ్రీ వీరబ్రహ్మం స్వాగతోపన్యాసం చేస్తూ, భగవంతుడు సృష్టిలో మహిళలకు ప్రముఖ స్థానం కల్పించారన్నారు . సృష్టికి మూలం మహిళ అని అన్నారు. మనకు కావాల్సిన జ్ఞానాన్ని సరస్వతి, సంపదను లక్ష్మీదేవి, శక్తిని దుర్గాదేవి ఇస్తారని తెలియజేశారు. టీటీడీ లో మహిళా ఉద్యోగులు చక్కగా పనిచేస్తూ సంస్థను ముందుకు తీసుకె ళుతున్నారని చెప్పారు. మహిళా దినోత్సవం సందర్భంగా మొదటిసారి మహిళా ఉద్యోగులు రక్తదానం చేశారని, ఇది అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సొంత ఆరోగ్యంపైన జాగ్రత్త వహించాలని కోరారు. జీవిత పరమార్థాన్ని తెలుసుకుని చిన్న విష యాలకు కోపం తెచ్చుకోకుండా సంతోషంగా, సంతృప్తిగా, శాంతంగా జీవితాన్ని సాగించాలని సూచించారు. టీటీడీ చైర్మన్ శ్రీ వైవి.సుబ్బారెడ్డి సతీమణి శ్రీమతి స్వర్ణలత మాట్లాడుతూ, వేదవతి, వకుళమాత , లక్ష్మీదేవి ఈ ముగ్గురు మహిళా మూర్తులకు ఇచ్చిన మాట కోసం శ్రీ వేంకటేశ్వర స్వామివారు శేషాచలంపైన అవతరించారని చెప్పారు. ఏ యుగంలో అయినా సనాతన ధర్మం మహిళకు పెద్ద వేసిందని చెప్పారు. పిల్లల పెంపకంలో మహి ళలు జాగ్రత్త వహిస్తే సమాజంలో అత్యాచారా లు జరగవన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన రేణిగుంట ఎలక్ట్రానిక్ మానుఫాక్చర్ క్లస్టర్ సిఈవో శ్రీమతి గౌతమి, సిఐడి మహిళా ప్రొటెక్షన్ సెల్ ఎస్పీ శ్రీమతి సరిత, జాతీయ హాకీ క్రీడాకారిణి కుమారి రజని , పారిశ్రామికవేత్త శ్రీమతి రత్నారెడ్డి, ప్రకృతి వ్యవసాయ రైతు శ్రీమతి ఓబులమ్మ, శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల విశ్రాంత తెలుగు విభాగాధిపతి డా.ప్రేమావతి ప్రసంగించారు.ఆకట్టుకున్న జ్యోతినివ్వాలి మహిళ గొప్పదనం, ఇంట్లో ఆడపిల్లల అవసరాన్ని గురించి టీటీడీ సివిఎస్వో శ్రీ నరసింహ కిషోర్ తల్లిదండ్రులు రచించిన గీతాన్ని వినిపిస్తూ మహిళా ఉద్యోగులందరూ దీపాలతో ప్రదర్శించిన దీప నివాళి ఎంతగానో ఆకట్టుకుంది. డా.కె.రాజేశ్వరిమూర్తికి పద్మావతి విద్యాప్రకాశిని అవార్డు. టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నడుం బిగించడంతోపాటు ఎంతోమంది విద్యార్థినులకు విద్యాబుద్ధులు నేర్పిన మొట్టమొదటి ప్రిన్సిపల్ డాక్టర్ కె.రాజేశ్వరి మూర్తికి శ్రీ పద్మావతి విద్యాప్రకాశిని అవార్డును టీటీడీ ప్రదానం చేసింది. డా.కె.రాజేశ్వరి మూర్తి తరపున డా.ప్రేమావతి ఈ అవార్డును అందుకున్నారు.పద్మావతి అవార్డులు టీటీడీ లోని వివిధ విభాగాల్లో విశేష సేవలు అందిస్తున్న మహిళా ఉద్యోగులకు ఈ సందర్భంగా పద్మావతి అవార్డులు ప్రదానం చేశారు. ఎస్వీ ఆయుర్వేద ఆసుపత్రి స్టాఫ్ నర్స్ శ్రీమతి హేమసుధ, ఎస్ జి ఎస్ ఆరట్స్ కళాశాల అధ్యాపకురాలు శ్రీమతి వెంకటరమణమ్మ, శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డా. ఉమారాణి ఉన్నారు.రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం టీటీడీలో మెరుగ్గా విధులు నిర్వహించి విశ్రాంత జీవితం గడుపుతున్న నలుగురు ఉద్యోగులను ఈ సందర్భంగా సన్మానించారు. వీరిలో డాక్టర్ ఝాన్సీ, ఫార్మసిస్ట్ శ్రీమతి సత్యవతి, అధ్యాపకురాలు శ్రీమతి సుశీల, ఏఈఓ శ్రీమతి హంసవేణి ఉన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన మహిళా ఉద్యోగులకు ప్రశంసాపత్రం అందజేశారు. వీరిలో శ్రీమతి ఉషశ్రీ, శ్రీమతి శ్రీవాణి, శ్రీమతి జమున, శ్రీమతి లావణ్య, శ్రీమతి రూప తది తరులు ఉన్నారు.అనంతరం స్విమ్స్ కార్డియా లజిస్ట్ డాక్టర్ వనజాక్షి ధ్యానం విశిష్టతను తెలియజేసి మహిళా ఉద్యోగులతో ధ్యానం చేయించారు. ఎస్వీ సంగీతం నృత్య కళాశాల విద్యార్థులు పలు గీతాలకు చక్కటి నృత్య ప్రదర్శన చేశారు. మహిళా ఉద్యోగుల ఆదివో అల్లదివో... నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కలిసి మేలుకొలుపు సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీకృష్ణ తులాభారం చక్కగా ప్రదర్శి ంచారు. అనంతరం మహిళా ఉద్యోగులకు నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్, క్విజ్, గాత్ర సంగీత పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. టీటీడీ ఏపీఆర్ఓ కుమారి పి.నీలిమ, శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డా. కృష్ణవేణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.టీటీడీ సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో శ్రీమతి స్నేహలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మహిళా డెప్యూటీ ఈఓలు, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేర్నాటినే గెలిపించండి



శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, మార్చి 8, మనం న్యూస్: ఈనెల 13వ తేదీన జరగనున్న తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కొర్ణ వెంకట్ నారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన సాగుతుందన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువకావాలంటే పెద్దల సభకు పేర్నాటిని పంపించాల్సిన అవసరం చాలా ఉందన్నారు. పెర్నాటి విజయమే లక్ష్యంగా వైసిపి అధిష్టానం పిలుపుమేరకు ముదిరాజ్ కార్పొరేషన్ తరపున తూర్పు రాయలసీమ ప్రాంతంలో విరివిగా పర్యటిస్తున్నట్లు తెలిపారు. పేర్నాటి గొప్ప మానవతావాదనీ, వాకాడు ప్రాంతంలో ఆయన పేర్నాటి స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి ఎంతోమంది పేదలకు సాయమందించారని గుర్తు చేశారు. సీఎం జగన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముదిరాజులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఎన్నో రాజ్యాంగ పదవులు కట్టబెట్టారనీ, ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను ముదిరాజ్ సామాజిక వర్గం ప్రతిష్టాత్మంగా తీసుకొని పేర్నాటిని అఖండ మెజారిటీతో గెలిపించి జగన్ కు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. బ్యాలెట్ పేపర్లో పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి వరుస సంఖ్య రెండనీ, ఆయనకు ఎదురుగా మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముదిరాజ్ నాయకులు ధనుంజయ రెడ్డి, శేఖర్, రాజేంద్ర ప్రసాద్, ప్రసాద్, గురు స్వామి, చిన్న, శ్రీనివాసులు, రఘురామయ్య, గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పట్టభద్రులపై చర్యలు తీసుకోవాలి

**-డా.యం.ఉమేష్ రావు**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న శాసనమండలి ఎన్నికలలో ఎలాగైనా విజయం సాధించాలన్న దుర్బుద్ధితో కొందరు తిరుపతిలో పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో నమోదు చేయించిన నకిలీ పట్టభద్రుల లపై చర్యలు తీసుకోవాలని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు డిమాండ్ చేశారు.పదవ తరగతి కూడా ఉత్తీర్ణులు కాని వారిని నకిలీ పత్రాలతో పట్టభద్రులుగా ధృవీకరింపజేసి, వారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించి, వారి ఓట్లతో అడ్డదారిలో విజయం సాధించడానికి జగన్ అండ్ కో చేసిన దురాగతమని ఉమేష్ ఆరోపించారు.అనర్హులను ఓటర్లుగా నమోదు చేయడంలో ఎవరెవరి హస్తం ఉన్నదో తేల్చడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు జరపి దోషులను కఠినంగా శిక్షించాలని ఉమేష్ డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే శాసనమండలి ఎన్నికలలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వైసిపి ని ప్రశ్నించే సత్తా రాష్ట్ర ఎన్నికల సంఘానికి లేదని ఉమేష్ ఎద్దేవా చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న శాసనమండలి ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో పారదర్శకంగా జరిగేలా చూడాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ను ఉమేష్ విజ్ఞప్తి చేశారు.

## లారీ క్లీనర్‌పై మూకుమ్మడి దాడి



మదనపల్లె, మార్చి 8, మనం న్యూస్ క్రైమ్: లారీ క్లీనర్ పై కొందరు వ్యక్తులు మూకు మ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన సంఘటన మద నపల్లె పట్టణంలో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు. పట్టణంలోని ఎస్టేట్ కు చెందిన ఎస్.నవాజ్ బాషా (26) లారీ క్లీనర్ గా పనిచేస్తాడు. ఇతను రాత్రి ఎస్టేట్లో చిల్లర అంగడి వద్ద సరుకులు కొనుగోలు చేస్తుండగా రెండు వర్గాల వారు గొడవపడ్డారు. అక్కడే ఉన్న నవాజ్ భాషా వారిని అడ్డుకుని గొడవపడవద్దని మందలించారు. దీంతో ఆగ్రహించిన వారు ఇతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. వారి దాడిలో తీవ్రంగా గాయపడిన ఆయన్ను కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికితరలించారు. రెండోపట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



రామసముద్రం ,మార్చి 8, మనం న్యూస్:రామసముద్రం మండలంలోని స్త్రీ శక్తి భవనం లో బుధవారం డ్వాక్రా మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.మహిళా దినోత్సవంలో ముఖ్య అతిథులు గా సీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామసముద్రం సంఘమిత్ర మంజులా మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు రాకముందు మహిళలు అన్నిరంగాల్లో వెనుకబడి ఉండేవారని, ఏ కార్యక్రమానికి ముందుకు వచ్చేవారు కాదని ఆమె అన్నారు. .అయితే డ్వాక్రా సంఘాలు వచ్చాక మహిళలు అన్ని విధాల అభివృద్ధి చెంది , స్వయంకృషితో కుటుంబ పోషణకు తోర్పాటు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘమిత్రాలు, కోశాధికారులు, డ్వాక్రా మహిళలు రెడ్డెమ్మ, ఆంజమ్మ, బుజ్జమ్మ, మంజుల ,అనిత ,తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రకు జయరామ నాయుడు ఘన స్వాగత ఏర్పాట్లు

**-బహిరంగ సభ విజయవంతం అయ్యేలా భారీగా కార్యకర్తల తరలింపు**

**- మూడు రోజులు పాటు కార్యకర్తలకు 20 వేల వాటర్ బాటిల్స్,టిఫిన్, భోజన వసతి ఏర్పాటు**



మదనపల్లి, మార్చి 8, మనం న్యూస్ ప్రతినిధి: మాజీమంత్రి, యువనేత, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మదనపల్లి నియోజకవర్గంలో మూడు రోజులు పాటు చేపట్టబోయే యువగళం పాదయాత్రను పెద్ద ఎత్తున విజయవంతం చేసేలా టిడిపి నాయకులు శ్రీరామనేని జయరామ నాయుడు ఘన స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం సాయంత్రం మదనపల్లి నియోజకవర్గంలోని కాశీరావుపేటకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. రాత్రి లోకేష్ చేసే బస వద్ద కార్యకర్తలకు కావాల్సిన ఏర్పాట్లను జయరామ నాయుడు సమకూర్చారు.. ఈ పాదయా త్రలో పాల్గొనే టిడిపి కార్యకర్తలు, నాయకులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజన వసతి, రాత్రి అల్పాహారం, స్వాగత తోరణాలు, మండలాల నుండి కార్యకర్తలను తీసుకువచ్చేలా 130 వాహనాలను ఏర్పాటు చేశారు. ఆరువేల మందికి బిర్యానీ, 20వేల వాటర్ బాటిల్స్ ను సిద్ధం చేశారు. జయరామ నాయుడు ఆధ్వర్యంలో భారీ స్థాయిలో వైసిపి నాయకులు, కార్యకర్తలను లోకేష్ సమక్షంలో ఇప్పటికే ఈ పాదయాత్ర, బహిరంగ సభను విజయవంతం చేసేలా రామసముద్రం, నిమ్మనపల్లి, మదనపల్లి రూరల్ మండలం, మదనపల్లి పట్టణంలో విస్తృత పలుమార్లు నియోజకవర్గంలో ఉన్న టిడిపి క్యాడర్ తో తరచూ సమావేశం నిర్వహించి పాదయాత్ర విజయవంతం అయ్యేలా కృషి చేశారు.

# లౌకిక ప్రజాస్వామ్యం విధ్వంసానికి బీజేపీ కుట్ర

- ప్రశ్నించే గొంతుకులపై దాడులు....
- అదానీ కోసమే పనిచేస్తున్న మోదీ...
- న్యాయస్థానాలను ప్రభావితం చేస్తున్న కేంద్రం..
- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ



తిరుపతి, మార్చి 8, మనం న్యూస్: దేశ అభివృద్ధిని పట్టించుకోకుండా మతాన్ని తెర మీదకు తీసుకువచ్చి రాజకీయ పబ్బం గడుపుకుంటుందని బిజెపిపై సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ తీవ్రంగా విమర్శించారు. ప్రశ్నించే గొంతుకులపై దాడులను చేస్తూ అణిచివేయాలని చూస్తోందని ఆరోపించారు. తమకు వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రతిపక్ష పార్టీలు, నేతలపై పనిగట్టుకొని సిబిఐ, ఈడి, ఐటీ తదితర సంస్థలచే దాడులు చేస్తోందని అన్నారు. తిరుపతిలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కే.నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబ్రీ మసీదు మొదలు నోట్ల రద్దు వరకు న్యాయస్థానాలు తీర్పులు అన్ని కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఇస్తున్నారని అన్నారు. న్యాయమూర్తులు రిటైర్డ్ అవగానే వారికి పదవులు కట్టబెట్టం దీనికి నిదర్శనం అన్నారు.అదానీ కంపెనీ వ్యవహారాలపై ఐదు మంది జడ్జిల తో కూడిన కమిటీ వేయగానే అదానీ కంపెనీ స్వాగతం పలకడం లో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ కమిటీ వేయగానే అదానీ షేర్లు ఒక్క సారిగా పెరిగాయని అన్నారు. జేపిసి నీ నిర్వీర్యం చేసేందుకు పక్క ప్లాన్ చేశారని అన్నారు. అదానీ పోర్టులు అభివృద్ధి చేసుకోవడానికే రహదారులు వేస్తున్నారని విమర్శించారు. ఈ పోర్టుల ద్వారా విదేశాల నుండి గంజాయి రవాణా చేస్తున్నారని ధ్వజమెత్తారు. బెదిరింపులతో దేశంలోని అన్ని పోర్టు లను బలవంతంగా లాక్కుంటున్నారని మండి పడ్డారు.మోడీ అన్ని దార్లు అదానీ వైపు మళ్లించారు అని అన్నారు.అన్ని రాష్ట్రాలు బొగ్గు కొనుగోలు లో 20 శాతానికి పైగా కేంద్రానికి చెల్లించాలని చెప్పడం శోచనీయం అన్నారు. దేశంలో విద్య, వైద్య రంగా లను కేంద్ర ప్రభుత్వం పట్టించుకాలేదన్నారు. దేశ అభివృద్ధిని పక్కన పెట్టి మతాన్ని తెర మీదకు తీసుకొచ్చింది అన్నారు. ప్రతి పక్షాలను, బిజెపికి వ్యతిరేకంగా వున్న రాష్ట్ర ప్రభుత్వాల పై పనిగట్టుకుని దాడులు చేస్తున్నారు అని విమర్శించారు. ప్రజా స్వామ్యం కాపాడేందుకు దేశ వ్యాప్తంగా పోరాటం సాగిస్తామని పేర్కొన్నారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో టిడిపి ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను 15 వ తేదీ లోపు లబ్ధి దారులకు అప్పగించకుంటే సిపిఐ అధ్వర్యంలో ఉగాదికి గృహ ప్రవేశాలు చేయిస్తామని స్పష్టం చేశారు. అలాగే జగనన్న ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరారు. ఏమెల్సి ఎన్నికలు దొంగ ఓట్లతో జరిపిస్తున్నారు మండి పడ్డారు. గతంలో ఎన్నికల్లో ఓటింగ్‌కి రాని వారి దొంగ ఓట్లు వేసుకునే వారని, బూత్ లు ఆక్రమణ, రిగ్గింగ్‌కి పాల్పడే వారని నేడు వైసిపి చదువు రాని వారిని వేలాది మందిని గ్రాడ్యుయేషన్ చేర్చడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల కమిషన్ దీనిపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




చంద్రగిరి, మార్చి 8, మనం న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కె ఎన్ ఆర్ తిరుమల ఇన్ ఫ్రా లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ కె.కృష్ణారావు ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఏరియా హాస్పిటల్ డాక్టర్ స్పందన పాల్గొన్ని. కేక్ కట్ చేసి, మహిళలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కుటుంబం కోసం సమాజం కోసం జీవితాన్ని అంకితం ఇచ్చిన స్త్రీమూర్తులు అందరిని గౌరవించాలని, ఆరోగ్యం పట్ల మహిళలు అత్యంత జాగ్రత్తలు పాటించాలని అన్నారు. 60 మంది నేషనల్ హైవే మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మదన్, నవీన్, కృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



తొట్టంబేడు, మార్చి 8, మనం న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ ఆర్సిపి పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసా ద్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో తొట్టంబేడు మండల ఇంచార్జ్ బియ్యపు పవిత్ర రెడ్డి సూచన లతో బుధవారం 08-03-2023 సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ప్రారంభించారు. అనంతరం ఇలగ నూరు సచివాలయం పరిధిలోని పలు గ్రామాల్లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ మండల ఇంచార్జ్ కరపత్రాలు చేశారు. పట్టభద్రులను కలిసి ప్రథమ ప్రాధా న్యత ఓటును పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు ఇలగనూరు సర్పంచ్ సుబ్రమణ్యం నాయుడు, సచివాలయం కన్వీనర్లు కోవి శ్రీనివా సులు, సుబ్రమణ్యం యాదవ్, జే. సుబ్రమణ్యం మండల ఎమ్మెల్సీ ఇంచా ర్జ్ కేతినేని వెంగళ రావు ,అశోక్ అద్దూరి. పార్టీ కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## 20 నుండి 28వ తేదీ వరకు శ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

తిరుపతి (టీటీడీ),మార్చి 8, మనం న్యూస్ : తిరుపతి శ్రీకోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 20 నుండి 28వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా మార్చి 17న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మార్చి 19న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహించనున్నారు. ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు,రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. అదేవిధంగా మార్చి 30 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకుశ్రీరామనవమి ఉత్సవాలు, ఏప్రిల్ 3 నుంచి 5వ తేదీ వరకు తెప్పోత్సవాలు జరగనున్నాయి.

**వాహనసేవల వివరాలు :**

| | | |
|---|---|---|
| 20-03-2023 | ధ్వజారోహణం | పెద్దశేష వాహనం |
| 21-03-2023 | చిన్నశేష వాహనం | హంస వాహనం |
| 22-03-2023 | సింహ వాహనం | ముత్యపుపందిరి వాహనం. |
| 23-03-2023 | కల్పవృక్ష వాహనం | సర్వభూపాల వాహనం |
| 24-03-2023 | పల్లకీ ఉత్సవం | గరుడ వాహనం |
| 25-03-2023 | హనుమంత వాహనం | గజ వాహనం |
| 26-03-2023 | సూర్యప్రభ వాహనం | చంద్రప్రభ వాహనం |
| 27-03-2023 | రథోత్సవం | అశ్వవాహనం |
| 28-03-2023 | చక్రస్నానం | ధ్వజావరోహణం |

## శ్రీసిటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు






శ్రీసిటీ, మార్చి 8, మనం న్యూస్: లింగ వైవిధ్యానికి చక్కని ఉదాహరణగా, అత్యధిక మహిళా ఉద్యోగులతో స్త్రీ సిటీగా రూపాంతరం చెందిన శ్రీసిటీలోని పలు పరిశ్రమల్లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక బిజినెస్ సెంటర్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అకార్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ బృందా త్యాగరాజన్, మమతా సన్నారెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వివిధ సవాళ్ళను అధిగమిస్తూ అభివృద్ధి పథంలో అడుగులేస్తున్న మహిళలను అభినందిస్తూ, వారికి మద్దతుగా అంతర్జాతీయంగా మహిళా దినోత్సవం జరుపుతున్నారని బృందా త్యాగరాజన్ పేర్కొన్నారు. లింగ వివక్షత చూపని శ్రీసిటీ పారిశ్రామిక సంస్థలను కొనియాడుతూ, ఇక్కడ తయారీ పరిశ్రమలలో పెద్ద సంఖ్యలో మహిళా శక్తిని ప్రోత్సహిస్తున్న శ్రీసిటీ యాజమాన్యాన్ని అభినందించారు. ప్రపంచ దేశాలకు ఈ రోజు మాత్రమే మహిళా దినోత్సవం కానీ, ఇంటా బయట ప్రతిచోటా మహిళల ప్రమేయమున్న భారతదేశంలో ప్రతిరోజు మహిళా దినోత్సవమే అంటూ మమతా సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. మహిళా శ్రామిక శక్తి మారుతున్న భారతదేశ ముఖచిత్రానికి సూచికగా ఆమె అభివర్ణించారు. శ్రీసిటీ విజయం వెనుక మహిళా ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.శ్రీసిటీలో మహిళా ఉద్యోగులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారి అంకితభావాన్ని అభినందించారు. పాల్గొన్న మహిళా ఉద్యోగులు, మహిళా భద్రతా సిబ్బంది మాట్లాడుతూ శ్రీసిటీ రాకతో తమ జీవితాల్లో కొత్త కాంతులు వచ్చాయని, దీనికి బాటలు వేసిన శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డిని కొని యాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. రాక్వర్త్, హావెల్స్, కెల్లాగ్స్, జెడ్టిటి, యుని చార్మ్, ఎఎల్ఎఫ్, వైటల్ పేపర్స్, పాల్స్ ప్లష్, మోండెలెజ్, భారత్ ఎఫ్ఐ హెచ్, జెన్ లినెన్, ఎవర్టన్ టీ, కెజిఐ దుస్తులు, ఎంఎస్ఆర్ గార్మెంట్స్, కోల్గేట్ పామోలివ్, ఆల్స్టామ్ సహా పలు పరిశ్రమల్లో మహిళా దినోత్సవాన్ని వేడుకగా జరుపుకున్నారు.

## అంగరంగ వైభవంగా గరుడ ఉత్సవం



రామసముద్రం, మార్చి 8, మనం న్యూస్: మండలంలోని చెంబకూరు పంచాయతీలో జరుగుతున్న శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం గారుడోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం బ్రాహ్మిణులు మరియు గాండ్ల సంఘం వారు నిర్వహించడం ఆనవాయితీ. గట్టులో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామికి అక్కడే కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం చెంబకూరు పురవీధుల్లో గరుడోత్సవాన్ని మేల తాళాలతో ,భాజా భజంత్రీలతో కోలాట ,చెక్కభజనలతో, వైభవంగా నిర్వహించారు. అనంతరంఆలయ అర్చకులు భక్తాదులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు, బ్రాహ్మిణులు గాండ్ల సంగం వారు,భక్తాదులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్‌చే వేడుకగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



వి.కోట, మార్చి 8, మనం న్యూస్ : అంతర్జాతీయ సేవా సంస్థ లయన్స్ క్లబ్ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. స్థానిక ఏ.కే ఫంక్షన్ హాలులో మార్చి8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో వివిధ రంగాల్లో ప్రగతిపథంలో పయణిస్తూ, అత్యుత్తమ సేవలందిస్తున్న మహిళా మణులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు సృష్టికి మూలం మహిళ అని, సమాజంలో నారీ మణుల పాత్ర గురించి వివరించారు. ఇటీవల ఆడపిల్లలపై వరుసగా జరుగుతున్న అఘాయిత్యాలను ముక్తకంఠంతో ఖండించారు. ప్రభుత్వాలు దిశ, నిర్భయ లాంటి ఎన్నో కఠినమైన చట్టాలు చేస్తున్నా, సమాజంలో మనందరూ మహిళల పట్ల గౌరవించడం ముఖ్యమని సూచించారు. పురస్కార గ్రహీతలను ప్రశంసాపత్రం, దుశ్శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా.ఎమ.సీ. సురేంద్ర గౌడ, జోనల్ ఛైర్ పర్సన్ డా.నాగభూషణం, కార్యదర్శి తుకారాం ,కోశాధికారి శ్రీనివా సులు, లయన్ సభ్యులు, సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణి మృతి



మదనపల్లె, మార్చి 8, మనం న్యూస్ క్రైమ్: మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో నిండు గర్భిణి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మదనపల్లె రూరల్ పోతబోలు పంచాయతీ తురకపల్లెకు చెందిన రుక్సానా (25)కు ఏడు సంవత్సరాల క్రితం గుర్రకొండ మండలం తరిగొండకు చెందిన నజీర్ బాషాతో వివాహమైంది. వీరికి అర్హ (6), ఆశ్వక్ (4) పిల్లలున్నారు. ప్రస్తుతం రుక్సానా మూడో కాన్పు నిమిత్తం బుధవారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి వచ్చారు. ఆమెను పరీక్షించిన వైద్య సిబ్బంది బీపీ ఎక్కువగా ఉందని అప్పటికే కడుపులో బిడ్డ కదలికలు లేవని చెప్పారు. కాన్పు కోసం ఆమెకు మందులు ఇచ్చారు. దీంతో ఐదు గంటల సమయంలో రుక్సానా మృతి చెందిన మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆమెకు కాన్పు అయిన కొద్ది సేపటికే బీపీ పెరిగిపోవడంతో పాటు అప్పటికే రక్తంలో ఉమ్మనీరు కలసి పోవడంతో షాక్కు గురై మృత్యువాత పడింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. తల్లీ బిడ్డమృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామానికి తీసుకెళ్లి పోయారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవి మాట్లాడుతూ రుక్సానా ఈనెల 1వ తేదీన మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి చెకప్ నిమిత్తం వచ్చిందన్నారు. అప్పుడు కూడా ఆమెకు రక్తపోటు ఎక్కువగా ఉండటంతో వెంటనే తిరుపతికి వెళ్లాలని సూచించామన్నారు. దీంతో ఆరోగ్య కార్యకర్త ఆమెను తిరుపతికి తీసుకెళ్లి రుయాలోని మెటర్నటి ఆసుపత్రిలో చేర్పించి వచ్చిందన్నారు. అయితే ఒక్క రోజు మాత్రమే చికిత్సలు చేయించుకున్న రుక్సానా తర్వాత స్వగ్రామానికి వచ్చేసిందన్నారు. అప్పటి నుంచి ఇంటి వద్దనే ఉన్న ఆమె రాత్రి ఆసుపత్రికి రావడం, అప్పటికే కడుపులో బిడ్డ మృతి చెందిందన్నారు. ఆసుపత్రిలో హైరిస్క్ కేసుల కోసమే ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామని ఇలాంటి కేసులను వారం రోజుల ముందే ఆసుపత్రిలో చేర్పిస్తే వైద్యులు పర్యవేక్షణలో కాన్పులు చేయించవచ్చునని తెలిపారు. రుక్సానా తిరుపతి నుంచి వచ్చేసిన తర్వాత అయిన ఆసుపత్రిలో చేరి ఉంటే ప్రాణాలు దక్కేవని తెలిపారు.ఆరోగ్య సిబ్బంది హైరిస్క్ గర్భిణిలను కాన్పుకు వారం రోజుల ముందే ప్రభుత్వాసుపత్రిలో చేర్పించాలని ఆమె కోరారు.

## అశ్వ వాహనంపై (దోపోత్సవం) శ్రీ రామ చంద్రుడు



శాంతిపురం, మార్చి 8, మనం న్యూస్: రాళ్ళబూదుగూరులో వెలిసిన శ్రీ కోదండరామస్వాముల వారి వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా 8 వ రోజు (దోపోత్సవం) శ్రీ కోదండరామ స్వామి అశ్వ వాహనంపై విశేష అలంకారంలో రాళ్ళబూదుగూరు గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శన మిచ్చారు. శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలలోఈ రోజు శ్రీ కోదండ రామస్వామి దేవాలయమునందు దొపోత్సవం అంగరంగ వైభోగంగా బలిజ కులస్తులచే నిర్వహించబడింది.ఈ దొపోత్సవంలో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, ఆర్కెస్ట్రా, గుర్రపు నుత్యాలు, నయ్యండి, బాణవేడుకలు, మరియు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించారు. ఈరోజు కార్యక్రమానికి ఉభయ దారులైన బలిజ కులస్తులచే జరిగింది. అశేషంగా పాల్గొన్న భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శభాష్ వాసవి క్లబ్..

- ప్రభుత్వ ఆసుపత్రిలో చంటి పిల్లలకు పాలిచ్చు గది ఏర్పాటు




మదనపల్లి, మార్చి 8, మనం న్యూస్ ప్రతినిధి : చంటి బిడ్డకు తల్లిపాలు అమృతం... జీవనాధారం. అలాంటి చనుపాలు చంటి బిడ్డకు పది మందిలో అందించవలసిన సమయంలో ఆ మాతృమూర్తి ఎదుర్కొంటున్న ఇబ్బంది వర్ణనాతీతం అని గమనించిన మదనపల్లి వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనిత సెంట్రల్ సభ్యులు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు చంటి పిల్లలకు మాతృమూర్తులు పాలు అందించేందుకు గాను చంటి పిల్లలకు పాలిచ్చు గదిని ఏర్పాటు చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ ఎ.వి.శివప్రసాద్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మహిళా మూర్తులకు సంబందించి ఏదైనా ఓ కార్యక్రమాన్ని తలపెట్టాలన్న సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లోని వైద్యులు, నర్సులను, వాసవి క్లబ్ వనితా సెంట్రల్ సభ్యులను వాసవి క్లబ్ తరపున సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆసుపత్రి సూపరిండెంట్ పద్మాంజలి దేవి, ఆర్.ఎం.ఓ డాక్టర్ పి.ఎస్. దివాకర్ ఆర్మూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఇ.సి ఆఫీసర్ కె. ఎస్. కృష్ణమూర్తి, డిస్టిక్ వి211ఎ గవర్నర్ వి.వెంకటేష్ బాబు, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ కె.ప్రభాకర్ రావు, డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ ఎ.వి. శివప్రసాద్, డిస్టిక్ ఆర్. సి.పి సుకుమార్, డిస్టిక్ జేసీ ఎం.విమల, డిస్ట్రిక్ట్ ఆఫీసర్, సంస్థ గత వాసవి క్లబ్ అధ్యక్షులు బి.నరేంద్ర కుమార్, సెక్రటరీ ఎస్.అశోక్ కుమార్, కోశాధికారి ఆర్.లక్ష్మీపతి, వాసవి క్లబ్ సభ్యులు మరియు వాసవి క్లబ్ వనిత సెంట్రల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పవిత్రా రెడ్డి



రేణిగుంట, మార్చి 8, మనం న్యూస్ ప్రతినిధి: రేణిగుంట మండలం, తుకివాకం గ్రామం నందు సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రేణిగుంట మండల ఇంఛార్జి బియ్యపు పవిత్ర రెడ్డి అనంతరం ప్రసంగిస్తూ మహిళలను కేవలం మహిళా దినోత్సవం ఒక రోజు గౌరవించడం కాదు,ప్రతి రోజు మహిళలను గౌరవించాలి.మన ఇంట్లో ఆడ బిడ్డకు ఎ విధంగా జాగ్రత్తలు చెప్తామో ,అదే విధంగా బయట వెళ్లే అబ్బాయి కూడా బయట మహిళలో కూడా మీ అమ్మ ని అక్క నీ చూడాలని, వాళ్లని గౌరవించాలి అని మనం ఎపుడు అయితే అబ్బాయి కి చెప్తామో అపుడు ఆడ పిల్లలు పై కూడా ఎలాంటి అరాచకాలు జరగకుండా ఉంటాయ్ అని తెలిపారు.మన ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వంలో మహిళలను అభివృధి చేయాలి అని ఉద్దేశంతో ప్రతి ఒక పథకం మహిళలకే అందచేస్తునారు అని అన్నారు.అనంతరం ముగ్గుల పోటీల్లో గెలిచిన మహిళలకు బహుమతులను అందజేశారు.అదేవిధంగా కార్యక్రమానికి విచ్చేసిన మహిళలు అందరికీ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఎంపిపి హరిప్రసాద్ రెడ్డి ,జెడ్పీటీసీ సంధ్య,వైస్ ఎంపీపీ సుజాత,సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి,ఎంపీటీసీ ఆనంద్ రావ్,వార్డ్ మెంబర్లు వైఎస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకి విస్తృత ప్రచారం



ఓబుల దేవర చెరువు, మార్చి 8, మనం న్యూస్ : పశ్చిమ రాయలసీమ తెలుగుదేశం పార్టీ బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి నీ గెలిపించాలని బుధవారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మండలంలోని స్కూలు. ప్రైవేట్ స్కూల్. పట్టభద్రుల ఓటు ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి భూమిరెడ్డి రామ్ భూపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని వారు అభ్యర్థించారు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు రావాలంటే భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని వారు ఈ సందర్భంగా ఓటర్లను కోరారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయచంద్ర. సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పిట్ట ప్రభాకర్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్. సహకార సంఘం మాజీ డైరెక్టర్ ఆరిఫ్ ఖాన్. నియోజవర్గ మైనార్టీ నాయకుడు టైలర్ నిజాం వలి. తెదేపా మైనార్టీ మండల అధ్యక్షుడు షాను. గ్రామ కమిటీ అధ్యక్షుడు సాదీ నాగరాజు. శివారెడ్డి. మాజీ సర్పంచ్ నరసింహులు. తదితరులు పాల్గొన్నారు.

## పేర్నాటిని గెలిపించి జగన్‌కు కానుకగా ఇద్దాం



కురబలకోట, మార్చి 8, మనం న్యూస్: వైఎస్సార్ సీపీ పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డిని గెలిపించి సీఎం జగన్‌కు గిఫ్ట్‌గా ఇవ్వాలని మండల విండో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ నాయకులు పిచ్చలవాండ్లపల్లె వసంత రెడ్డి కోరారు. బుధవారం ఆయన మండలంలోని వివిధ గ్రామాల్లో పేర్నాటి విజయం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు ముందుగా జరుగుతున్న ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు ఎంతో కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ పేర్నాటి విజయం కోసం అంకిత భావంతో పని చేయాలన్నారు.ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి నాయకుడు, కార్యకర్త పేర్నాటి గెలుపు కోసం మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా పాటుపడదామన్నారు. ఆయన గెలవడమే కాదు భారీ మెజారిటీ కోసం పాటుపడుదామన్నారు. గోపాల కృష్ణారెడ్డి ఈసందర్భంగా పాల్గొన్నారు.

# కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం







కుప్పం, మార్చి 8, మనం న్యూస్ : కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెట్ సెల్ మరియు రోటరీ క్లబ్ అఫ్ గోబల్స్ స్కాలర్ ఆధ్వర్యంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఉమా ఎంబిబిఎస్ ఎండి ప్రొఫెసర్, అండ్ హెచ్ ఓ డి పార్ట్మెంట్ ఆఫ్ జనరల్ మెడిసిన్, పీఈ యెస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీచర్స్ కుప్పం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళల విద్యావంతులై ఆర్థిక పరి పుష్టి కలిగినప్పుడు సమస్యలను తమదైన శైలిలో పరిష్కరించుకోగలరని తెలిపారు మహిళలు ప్రపంచీకరణ నవీన సాంకేతిక అంశాలను అందిపుచ్చుకొని విద్య ఆరోగ్యం రాజకీయాలు రక్షణ సైనిక సాంకేతిక రంగాలలో రాణించగలగడం మన గర్వకారణం అని తెలిపారు ప్రతిరంగంలోనూ మహిళలు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి వారి హక్కుల గురించి మహిళలకు అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకుంటామని తెలిపారుఈ కార్యక్రమంలో బిసిఎన్ విద్యాసంస్థలు చైర్పర్సన్ శాంతా నాగరాజు మాట్లాడుతూ ఈ లోకంలో స్త్రీ లేకపోతే జననం లేదు శ్రీ లేకపోతే గమనం లేదు శ్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు శ్రీ లేకపోతే సృష్టి లేదు అని తల్లిగా లాలిస్తూ చెల్లిగా తోడుంటే భార్యగా బాగోగులు చూస్తూ సేవకురాలిగా పనిచేస్తూ కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తున్న మహిళలను గౌరవించవలసిన బాధ్యత అందరిపై ఉన్నదని తెలిపారు దేశ అభివృద్ధిలో పురుషులతో పాటు సమానంగా మహిళలు కూడా సహాయపడుతున్నప్పటికీ మగవారితో సమానమైన గౌరవం అవకాశాలు స్త్రీలకు లభించడం లేదని ఆవేదన వ్యక్తం పరిచారు ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలు అందుకుంటారని మన సంస్కృతి తెలుపుతుంది కనుక సమాజంలో స్త్రీలకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించినప్పుడే నిజమైన దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు ఉమెన్ ఎం పవర్ మెంట్ సెల్ చైర్ పర్సన్ డాక్టర్ సుమతి మాట్లాడుతూ మాతృదేవోభవ అంటూ అమ్మను తల్లి దైవముగా భావించిన భారతీయ సమాజం మనదని కుటుంబాన్ని ద్వారా సమాజాన్ని సంస్కరించే గురుతరమైన బాధ్యతను గృహిణిగా మహిళలకు అప్పజెప్పిన సమాజం మనదని తెలిపారు 2023 అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క దీం డిజిట్ ఆల్ లింగ సమానత్వం కోసం ఆవిష్కరణ మరియు సాంకేతికత అని ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని తెలిపారుఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ ఉమా, బిసిఎన్ విద్యాసంస్థల చైర్పర్సన్ శాంతా నాగరాజు, ఉమెన్ సెల్ చైర్ పర్సన్ డాక్టర్ సుమతి సన్మానించారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని మహిళ ఉద్యోగులకు మరియు విద్యార్థులకు వివిధ క్రీడాలను నిర్వహించారు గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్ ఆర్ ఎస్ డి డైరెక్టర్ కోదండరామయ్య అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శ్యాం ప్రసాద్ రెడ్డిని గెలిపిద్దాం





తిరుపతి, మార్చి 8, మనం న్యూస్ : వైఎస్ ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని 46వ వార్డు కార్పొరేటర్ పెంచలయ్య సూచన మేరకు తమ 46 వ వార్డులో వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రచారం చేశారు. స్థానిక జీవకోన క్రాంతినగర్‌లో తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి ఆదేశానుసారం 46వ వార్డు కార్పొరేటర్ పెంచలయ్య బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా విలేరులతో వైసీపీ నాయకులు మాట్లాడుతూ తమ నాయ కుడు పెంచులయ్య సూచన మేరకు ఎమ్మెల్యే భూమన అభినయ రెడ్డి ఆధ్వ ర్యంలో తూర్పు రాయల సీమ పట్టభద్రుడు ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్ఆర్సిపి పార్టీ తరపున శ్యాం ప్రసాద్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశామన్నారు. ఈసందర్భంగా భూమన కరుణాకర్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి , యువనాయకులు అభినయ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని వీధుల్లో ఇంటింటా ప్రచారం చేశారు. మార్చి 13న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన శ్యాంప్రసాద్ రెడ్డిని మీ అమూల్యమైన మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి 46వ డివిజన్ నాయకులు బాల,ప్రసాద్, భాగ్యమ్మ, వేణు,వినోద్,పూర్ణిమ తది తరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతి కోసం కృషి చేద్దాం

- ప్రపంచ దేశాలకు ఆదర్శంగా మన సంస్కృతి సాంప్రదాయాలు
- సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య
- సత్తుపల్లిలో ఎమ్మెల్యే సండ్ర ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- అన్ని రంగాలలో సేవలందించిన మహిళలకు ఘనసన్మానం



సత్తుపల్లి టౌన్, మార్చి 8 (మనం న్యూస్) : మన సంస్కృతీ సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వయం సహాయక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు రకాల స్టాళ్లను పరిశీలించారు. చిరు ధాన్యాలతో సత్తుపల్లి మునిసిపాలిటీ కి రూ.100 కోట్లతో అభివృద్ధి అనే అంశంతో రూపోదించిన చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, మహిళల సాధికారత కొరకు ఎన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి మహిళలు పూలాభిషేకం చేసి ధన్యవాదాలు చేసారు. అనంతరం జరిగిన సభలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఎలా వచ్చింది, అందుకు న్యూయార్క్ నగరంలో చేపట్టిన ఉద్యమం, మహిళల హక్కుల కోసం పోరాడిన తీరును వివరించారు. సభ అనంతరం సత్తుపల్లి పట్టణ, మండల పరిధిలోని ప్రభుత్వ శాఖలలో విశేష సేవలందిస్తున్న మహిళలతో మునిసిపల్ కమీషనర్, కౌన్సిలర్లు, మండల ఎంపీపీ, సర్పంచులు, ఎంపిటీసీలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. స్త్రీ నిధి సంఘంలో రుణం పొంది ప్రమాదవశాత్తు మృతిచెందిన వల్లెపు స్వాతికి రూ.2లక్షలు, షేక్ హుస్సేన్ బీ కి రూ.60వేలు విలువైన చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. స్వయం సహాయక సంఘాలకు మంజూరైన వడ్డీలేని రుణాల రూ.4.67కోట్ల విలువైన చెక్కులను అందించారు.

## బాలాజీ నర్సింగ్ కళాశాలలో మహిళా దినోత్సవం

- సెట్విన్ మరియు స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో





తిరుపతి, మార్చి 8, మనం న్యూస్: ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలాజీ నర్సింగ్ కాలేజీ తిరుపతి నందు సెట్విన్ మరియు స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ తరపున మహిళ దినోత్సవ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలను ఉద్దేశించి సిఇఓ డాక్టర్ మురళీ కృష్ణ మాట్లాడుతూ మహిళలు తమ సమస్యను తొలిమెట్టులోనే పరీక్షించుకోవాలని తుది మెట్టు వరకు వేచి ఉండకుండా తమ సమస్యల్ని తమ స్థాయిలో ఆలోచించుకొని పరిష్కార దిశగా ఉండాలని కోరారు. బాలాజీ నర్సింగ్ కాలేజీ చైర్మన్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న దశలో ముఖ్యంగా గ్రామీణ మహిళలు తమ సమస్యల్ని మిత్రులకు పంచుకోకుండా ఆవేశపరితమైన నిర్ణయాలు తీసుకొని అనాలోచితం నిర్ణయాలు తీసుకోవడంలో చాలా పొరపాటు చేస్తున్నారని, అటువంటి నిర్ణయాలు తీసుకోకుండా ఇతరులతో చర్చించి తమ సమస్యను పరిష్కార దిశగా ఆలోచించాలని తెలియజేశారు. ఆశ ఉమెన్ కానిస్టేబుల్ దిశ పోలీస్ స్టేషన్ వారు మాట్లాడుతూ గతంలో ఎదుర్కొంటున్న సమస్యలు సంఘటనలు ఉదాహరణలతో వివరించి స్త్రీలు మనోధైర్యంతో తమ జీవన విధానాన్ని మలుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ యువజన సర్వీస్ శాఖ వారు వివిధ డిపార్ట్మెంట్లోని పంచాయతీరాజ్, ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, క్రీడలు సంస్కృతి శాఖలో పనిచేస్తున్న ఉద్యోగినిలు వారి సర్వీస్ కాలంలో కనబరిచిన ప్రతిభను గుర్తించి జ్ఞాపికలతో సెట్విన్ సీఈఓ వారు, ప్రవీణ్ బాలాజీ నర్సింగ్ కాలేజ్ తిరుపతి వారు సన్మానించడం జరిగింది. లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ ఛైర్ అండ్ ఎస్సె రైటింగ్ గెలుపొందిన మహిళ విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమొంటోస్ ఇవ్వడం జరిగినది మరియు అతిథులను శాలువతో సత్కరించారు. వీరిలో శిరీష తాసిల్దార్ చంద్రగిరి, డాక్టర్ అర్చన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్వీ మెడికల్ కాలేజ్ తిరుపతి, డాక్టర్ వై ఇందిరా, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీదేవి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ తిరుమల కుప్పం పుత్తూరు ధనలక్ష్మి అగ్రికల్చర్ ఆఫీసర్ చెందగొట్టిగల్లు డాక్టర్ లెక్చరర్ లోకల్ మ్యూజికల్ కాలేజ్ తిరుపతి డాక్టర్ పుష్ప కిరణ్ ఎంపీపీ స్కూల్ చుక్కల నిడిగల్లు శ్రీకాళహస్తి జి హంసవేణి ఏపీవో దోమ రామచంద్రపురం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ ముంద్రపాకం తిరుపతి శ్రీమతి ఆశ ఉమెన్ కానిస్టేబుల్ జై శ్రీ లక్ష్మీకరణ హాకీ కోచ్ ఈ కార్యక్రమంకి నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, క్రీడా శిక్షకులు తిరుపతి, శ్రీ శ్రీనివాస స్పోరట్స్ కాంప్లెక్స్ వారు మరియు సెట్విన్ సిబ్బంది పాల్గొని జయప్రదం చేశారు.

## ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



చంద్రగిరి, మార్చి 8, మనం న్యూస్ : భారతీయ సంస్కృతిలో మహిళకు పూజనీయ స్థానం ఉందని, ఇక్కడ అణువణువునా స్త్రీ తత్వం ఇమిడి ఉందని ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐఐఎస్ ఇ ఆర్ ప్రొఫెసర్ డాక్టర్ భాను శ్రీ రెడ్డి మాట్లాడుతూ మహిళకు దక్కుతున్న ప్రాధాన్యత దృష్ట్యా భారతదేశంలో ప్రతిరోజు మహిళా దినోత్సవమేనని అన్నారు. మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యంతోనే భారతదేశానికి అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తోందన్నారు. మహిళాశక్తిని జాగృతం చేయడానికే ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారని చెప్పారు. స్త్రీ చైతన్య స్వరూపమని, మహిళ ద్వారా కుటుంబం, తద్వారా సమాజం చైతన్యవంతం అవుతాయన్నారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మరియు మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు .ఆధునిక సమాజంలో స్త్రీలు సాధించలేనిది ఏదీ లేదని అన్ని రంగాలలో అన్ని వృత్తులలో పురుషులతో పాటు పోటీ పడుతూ తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకుంటున్నారని వారు పట్టుదల నిబద్ధత విలువ కట్టలేము లేనిదని తెలిపారు. మహిళా సాధికారతతో ముందుకు సాగాలని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలను వివక్ష లేకుండా విద్యా సంస్కృతి ,సాంప్రదాయాలతో సమానంగా పెంచాలని తెలిపారు. శ్రీ ప్రకృతితో సమానమని ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యతని తెలియజేశారు. సృష్టిలో ప్రతి ఒక్కరు సమానమైన అని మహిళల శక్తి సామర్థ్యాలు అనిర్వచనీయమైనదని కొనియాడారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## సేవకు సత్కారం...

- పోస్టల్ శాఖను అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న మహిళలోకం
- జిల్లా పోస్టల్ సూపరిండెంట్ చెన్నకేశవులు



మదనపల్లె , మార్చి 8, మనం న్యూస్ ప్రతినిధి: పోస్టల్ శాఖను మహిళలు అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని జిల్లా పోస్టల్ సూపరిండెంట్ చెన్నకేశవులు పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా చిత్తూరు పోస్టల్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చిత్తూరు, మదనపల్లె, పలమనేరు డివిజన్ల పరిధిలోని బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో అకౌంట్లు చేయించడంలో మహిళలు ముందున్నారని కితాబునిచ్చారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలతో మహిళా పోస్టల్ సిబ్బంది మమైకమైన తీరు అభినందనీయమన్నారు. ఆర్డీలు, సుకన్య సమృద్ధి యోజన పథకం, పి ఎల్ ఐ, ఎస్ బి అకౌంట్లో ఓపెనింగ్ చేయించడంలో మహిళలే అగ్రస్థానంలో ఉండడం అభినందనీయమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారనడానికి ఇది తార్కానమన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో అకౌంట్ ఓపెన్ చేయడంలో ముందున్న పోస్టల్ మహిళా సిబ్బందికి చెన్నకేశవులు సాలువు కప్పి మెమొంటోతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేకును కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఏఎస్పీలు కే విద్యావతి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



హిందూపురం మార్చి 8 మనం న్యూస్ : హిందూపురం మండల కేంద్రంలో గల చౌళూరు పంచాయతీ నందు మహిళ దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళలకి గల హక్కుల గురించి చెబుతూ అన్ని రంగాలలో మహిళలు రాణించాలని చౌళూరు మధుమతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఓఏ లీడర్ శ్రీదేవి, వార్డ్ మెంబెర్ చోటియా, ముబీనా, గంగరత్నమ్మ, రేష్మ, పకృమా, ఇంద్ర, గంగాదేవి, అశ్వతమ్మ, నళిని తదితరులు పాలగొన్నారు.

## మహిళా సంఘాలకు 12 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు



భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 8 (మనం ప్రతినిధి) : మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీలేని రుణాలు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. బుధవారం కొత్తగూడెం క్లబ్బులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 22 మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల మహిళా స్వయం సహాయక సంఘాలకు 2018-19లో 10545 , అలాగే 2019-20లో 11417 మహిళా సంఘాలకు వడ్డీ లేని 14.96 కోట్లు రుణాలు అందచేసినట్లు చెప్పారు . అనంతరం కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు , మెప్మా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాల్టీలలోని మెప్మా మహిళా సంఘాలకు 12 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను అందచేసినట్లు చెప్పారు. ఈ నిధులతో మహిళలు వ్యాపారాలు నిర్వహించి మరో 100 మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని చెప్పారు. మున్సిపాల్టీలు పరిశుభ్రతలో స్వచ్ఛ సిబ్బంది సేవలను అభినందించారు. పట్టణాలు ఇంత పరిశుభ్రంగా ఉంటున్నాయంటే స్వచ్ఛ సిబ్బంది నిరంతర శ్రమేనని చెప్పారు. గత మూడు సంవత్సరాల నుండి పట్టణాల అభివృద్ధికి అందరి సహాయ , సహాకారాలతో పనిచేస్తూ చక్కటి ప్రగతిని సాధిస్తున్నామని చెప్పారు. కౌన్సిలర్లు, స్వచ్ఛ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ప్రతి ఒక్కరు ఎంతో బాగా పని చేస్తున్నారని అభినందించారు. మీ నిరంతర సేవల వల్లే నేడు పట్టణాలు పరిశుభ్రతను సాధించాయని వారి సేవలను కొనియాడారు. ప్రగతి అనేది నిరంతర ప్రక్రియ అని ఎక్కడా ఆగిపోకుండా ఉత్సాహంగా పని చేస్తున్నారని చెప్పారు. మన పనిని మనం సక్రమంగా చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పారు. కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు మాట్లాడుతూ మహిళలు సాధికారిత సాధిస్తున్నారని చాలా సంతోషమని చెప్పారు . మహిళలు అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందచేస్తున్నదని , సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఎవరిపై ఆధారపడకుండా అభివృద్ధి సాధించాలని చెప్పారు. మహిళా సంఘాలు రుణాలతో యూనిట్లు ఏర్పాటు చేసి పురుషులకు ఆదర్శంగా నిలవాలని చెప్పారు. కొత్తగూడెం మున్సిపాల్టీ అభివృద్ధికి 115 కోట్లు, పాల్వంచ మున్సిపాల్టీ అభివృద్ధికి 100 కోట్లు ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పారు. మంచినీటి సమస్య పరిష్కారానికి కావాల్సిన 130 కోట్ల నిధులు మంజూరుకు కృషి చేస్తానని చెప్పారు. కొత్తగూడెం మున్సిపార్టీ అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్నదని చెప్పారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో 36 వార్డులుంటే 20 మంది మహిళలే ఉన్నారని , ప్రభుత్వం మహిళలకు అన్ని అవకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. అందరం సమైఖ్యతో పని చేసి కొత్తగూడెం మున్సిపాల్టీని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాల్టీగా తయారు చేయాలని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది సేవలను ఆయన అభినందించారు. అనంతరం కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ కార్మికులను, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ కాపు సీతాలక్ష్మి , డిఆర్డిఓ మధుసూదన్ రాజు, మున్సిపల్ కమిషనర్ రఘు, కౌన్సిలర్లు , మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం



- ఇంటి పేరును మార్చుకోగల శక్తి ఓ స్త్రీ మూర్తికే కలదు
- ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర రావు
- ఏపీ జేఏసీ ఎన్జీవోస్ సురేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



తిరుపతి, మార్చి 8, మనం న్యూస్ : వివాహ బంధం తో కొత్తగా కుటుంబ బంధాలను బాధ్యతలను ఇంటి పేరును మార్చుకోగల శక్తి ఓ స్త్రీ మూర్తి కే ఉందని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర రావు అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ఎస్వీ మెడికల్ కళాశాల భువన విజయం ఆడిటోరియంలో ఏపీ జేఏసీ అధ్యక్షులు సురేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర రావు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహ అనే బంధం తో కొత్తగా కుటుంబ ,భందుత్వం, బంధాలను, బాధ్యతలను ఇంటి పేరును మార్చుకోగల శక్తి ఓ స్త్రీ మూర్తి కే ఉందని వివరించారు. మహిళా దినోత్సవ నిర్వాహకులు సురేష్ బాబు మాట్లాడుతూ అన్ని రంగాలలోనూ మహిళలు ముందుండాలని మగవారి కన్నా మహిళలు ఎందులోనూ తీసుకుని సమానంగా ఉండాలని అందుకు మా ఏపీజేఏసీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తాదని అన్నారు. ఏపీ జెఏసి జంద్రల్ సెక్రటరీ నిర్మల మాట్లాడుతూ మహిళలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, చట్టాలను రూపొందించేటప్పుడు మహిళలకు ఉద్దేశించి ప్రత్యేకంగా రిజర్వేషన్ కల్పిస్తూ రూపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి చైర్మెన్ ముత్యాలు రెడ్డి, నర్సింగ్ సూపర్ డెంట్ అరుణకుమారి, తెలుగు భాషోద్యమ సమితి మహిళా నాయకురాలు మస్తా నమ్మ, రమాదేవి భువనేశ్వరి యుటిఎఫ్ సునీల ఎస్ఎస్ నాయుడు ప్రసన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మంజుల శ్రీదేవి, ఐద్వా పి.సాయి లక్ష్మి, నర్సింగ్ కాలేజీ వరలక్ష్మి , చంద్రగిరి స్వర్ణలత, తిరుపతి మున్సిపల్ ఆఫీస్ లావణ్య, ఐద్వా ఎం.జయంతి, ఆమూరి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో ఆర్వో వాటర్ ప్లాంట్ బహూకరించిన పాల్యం సుధాకర్



కదిరి, మార్చి 8, మనం న్యూస్ : కదిరి బస్టాండ్ నందు సామాన్య ప్రయాణికులకు తాగునీటి సౌకర్యార్థమై మంచినీటి శుద్ధి పరికరాన్ని నల్లచెరువు వాసి పాల్యం సుధాకర్ తన తండ్రి రిటైర్డ్ టీచర్ గంగన్న జ్ఞాపకార్థము బుధవారం ఆర్టిసి సిబ్బందికి అందజేశారు. ప్రతిరోజు కదిరి బస్టాండ్ నందు ప్రయాణం చేయుచున్న ప్రయాణికులు చల్లటి నీటి సౌకర్యం పొందేందుకు సుధాకర్ వాటర్ కూలర్ ఇవ్వడము హర్షించదగ్గ విషయమని కదిరి డిపో మేనేజర్ మైనుద్దీన్ తెలిపారు. బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికుల కొరకు త్రాగునీటి వాటర్ ప్లాంట్ ఇచ్చినటువంటి దాత పాలెం సుధాకర్‌కు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రారంభోత్సవంలో బస్టాండ్ కంట్రోలర్ ఉత్తన్న, ట్రాఫిక్ సూపర్వైజర్ సుబ్బయ్య. తదితరులు పాల్గొన్నారు.

# సృష్టికి మూలం స్త్రీ..



గోరంట్ల, మార్చి 8, మనం న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతీ సంవత్సరం మార్చి 8న జరుపుతారు. ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జయహో జనయిత్రీ అనే అంశంపై తెలుగు కన్నడ భాషలలో ఒక సాహితీ వేత్త ఒక రచయిత్రి హె మ్మనూరు విజయ శ్రీ గురించి కొన్ని విషయాలు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని కొండాపురం గ్రామంలోని స్వతంత్ర సమరయోధులు శివరామశాస్త్రి కుటుంబంలో 12 వ తేదీ సెప్టెంబర్1957 సంవత్సరంలో ప్రగతిశీల కవి హెమ్మనూరు విజయ శ్రీ జన్మించింది. ఈ మెత్తని పీసీసీ సభ్యులు భారత జాతీయ కాంగ్రెస్ సభ్యులుగా కూడా పనిచేశారు హేమ్మనూరు కుటుంబమంతా హేతుబద్ధమైన ఆలోచనలతో మానవతావాదం సమతా వాదం సహాయ సేవా గుణ స్ఫూర్తితో మొదటి నుంచి ఉన్న కుటుంబం. ఈమె విద్యాభ్యాసం గోరంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బిఏ వరకు హిందూపురంలోనే ఎస్డి జిఎస్ కళాశాలలో విద్యను అభ్యసించారు. ఈమెకు మొదటి నుంచి సాహిత్యం పై మక్కువ ఎక్కువ ఉండేది. పాటలు, రచనలలో ఎక్కువగా ఆసక్తి కనబరిచేవారు శాస్త్రీయ జానపద పాటలు ఎన్నో పుస్తకాలు కూడా రచనలు చేశారు. ఈమె 1976 నుండి 1979 వరకు హిందూపురం మహిళా మండలి కార్యదర్శిగా కూడా పనిచేశారు.కొమ్మనూరు సుభాషితాలు నవరత్నాలు ఈ మే రెండు భాషల్లో రాశారు. ఈమె కవితలు మరియు కథలు దేశాభివృద్ధికి కార్యకలాపాల కోసం యువత స్ఫూర్తిని పెంపొంది పెంపొందించే విధంగా ఉంటాయి. మానవతావాదం త్యాగం మరియు తల్లిదండ్రులు మరియు పెద్దల పట్ల శ్రద్ధ వహించే నైతిక అంశాలను ప్రోత్సహించే విధంగా ఈమె కవితలు ఉంటాయి. ఈమె పాటలు కొన్ని 2011లో సిడ్ని తెలుగు సంఘం అసోసియేషన్లో సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంపికయ్యాయి. ఏమి ఎన్నో అవార్డులు రివార్డులు బహుమానాలు పురస్కారాలు పొందారు. ఈ మహిళ దినోత్సవ సందర్భంగా విజయ శ్రీ మాట్లాడుతూ... ఆకాశంలో సగం. అవకాశాల్లో సగం. అన్నింటా సగం. అంటూ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల సంబరాలు అంగరంగ వైభంగా జరుపుకుంటున్నాం. విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ.. ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారు. 'మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు. ఏ పక్షి అయినా ఒక రెక్కతో ఎగరలేదు' అన్న స్వామి వివేకానంద మాటలు మరోసారి స్మరిస్తూ. 'జయహో. జనయిత్రి' ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామూర్తులకు శుభాకాంక్షలు. 'మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు. అన్నీ మారుతున్నాయి. మహిళల పట్ల మన ఆలోచనా ధోరణి తప్ప.. అవును 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత' అని ఆర్యోక్తి. దీనికి అర్థం ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని.. కాని దేవతగా కొలవాల్సిన స్త్రీమూర్తిపై అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తోంది. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీసమానత్వమే మన ప్రగతికి మూలం. ఇదే నినాదంతో ఐక్యరాజ్య సమితి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ఏటా నిర్వహిస్తోందని తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఓబుల దేవర చెరువు, మార్చి 8, మనం న్యూస్: టెక్నాలజీ పెరిగేకొద్దీ మోసాలు అధికమవుతున్నాయని ప్రజలు వాటి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఎస్సై గోపీనాథ్ బుధవారం మండల పరిధిలోని కుక్కంటివారిపల్లిలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు నుంచి వచ్చే ఫోన్లు గాని వారు అడిగే ఓటిపి నెంబర్లు గాని ఎవరికి తెలియపరచరాదని ఎస్ఐ గోపి సూచించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా తిరిగే వ్యక్తులు ఎవరైనా కనపడితే డైల్ 100 గాని లేదా గ్రామ కానిస్టేబుల్ కు తెలియజేయాలని ఆయన సూచించారు. గ్రామాల్లో అందరూ కలిసిమెలిసి ఎటువంటి తగాదాలకు వెళ్లకుండా సుఖంగా సంతోషంగా ఉండాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాముడు. కానిస్టేబుల్ రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- చైర్మన్ డాక్టర్ నళిని



మడకశిర, మార్చి 8, మనంన్యూస్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా వుందని రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బి.నళిని తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా బుధవారం హిందూపురంలోని తుమకుంట చెక్ పోస్టు ఇండస్ట్రీయల్ ఏరియా టెక్స్ పోర్టు గార్మెంట్స్ పరిశ్రమలో నిర్వహించిన మహిళాదినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు రోజుకు అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యం అధిక మవుతుండడంతో మంచి శుభ పరిణామంఅన్నారు.రాజకీయ రంగంలో కూడ ప్రస్తుతం మహిళలు చురుకైన పాత్ర పోసిస్తున్న విషయం తెల్సిందేనన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నిరంగాల్లో మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సాహిస్తున్న విషయం తెల్సిందేనన్నారు.అదేవిదంగా ఏపీలో వివిధ పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రఖ్యాత పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం హర్షించదగ్గవిషయమన్నారు.ఏది ఏమైనను జగనన్న మహిళల పక్షపాతి అయినందున మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఎంతగానో దోహద పడుతుందన్నారు.తమ ఆహ్వానం మన్నించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనడం పట్ల గార్మెంట్స్ పరిశ్రమ అధికారులు,సిబ్బంది చైర్మన్ నళినికి ధన్యవాదములు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హిందూపురం జడ్జి శ్రీమతి శైలజ,పరిశ్రమ ప్లాంటెంట్ అనంతరాజు,క్వాలిటి మేనేజర్ బసవరాజు పాటిల్,ప్లానింగ్ మేనేజర్ ఉమాశంకర్,ఎచ్ ఆర్ సుచిత్ర,ఫ్లోర్ ఇంచార్జీలు శివశంకర్,మారుతి తదితరులు,మడకశిర వైసిపి నాయకులు గడ్డం నరసే గౌడ్,మల్లికార్జున,నాగరాజు,అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కేఎంఆర్సీ పథకం పనులు ఎన్నికల తర్వాత చేపట్టాలి

బళ్లారి, మార్చి 8, మనం ప్రతినిధి: మైనింగ్ కార్యకలాపాలతో సంపూర్ణంగా నాశనమైన పరిసరాల సంరక్షణ,ఆయా ప్రాంతాలలో ప్రజల సంక్షేమ పథకాల కోసం కేటాయించిన కేఎంఆర్సి పథకాలను ఎన్నికల తర్వాత ప్రారంభించాలని సమాజ పరివర్తన సముదాయం ప్రతినిధి ఎస్.ఆర్ హిరేమట్ అన్నారు. బుధవారం పత్రిక భవన్లో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో మైనింగ్ కార్యకలాపాలు జరిగిన సమయంలో, ఆ ప్రాంతాలలోని ప్రకృతి సంపదలు నాశరమైనట్టు, సమీపంలోని గ్రామాలలో నివసించే ప్రజలలో అభివృద్ధి గణనీయంగా తగ్గడంతో,పలు పోరాటాలు చేయడంతో ప్రభుత్వం గనుల మైనింగ్ చేసే గుత్తేదారుల నుండి పన్నుల రూపంలో సేకరించిందన్నారు. ఆ నిధులను ప్రభుత్వ ఖజానాలో ఉంచడమే కాకుండా సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో మైనింగ్ జరిగిన కార్యకలాపాలు చేపట్టిన ప్రాంతాలలో పున అభివృద్ధి కోసం కేటాయించినట్టు వివరించారు. తమ తమ పలు విన్నపాలను స్వీకరించిన సుప్రీంకోర్టు, ఆ నిధులు పనులను పర్యవేచ్చేందుకు కోసం ప్రత్యేకంగా విశ్రాంత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో ఒక కమిటీని రూపొందించినట్టు తెలిపారు.కానీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న




బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టుకు ద్వారకా వెళ్లి ఆ నిధులను వినియోగించేందుకు అనుమతులు పొందినట్టు అపప్రచారం చేస్తున్నట్టు అనిపించారు. రాష్ట్ర న్యాయశాఖ మంత్రి మధు స్వామి ఇటీవలే ఒక ఎన్నికల ప్రచార సమావేశంలో తాము ఆ నిధులను తెచ్చినట్టు చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అందువల్ల ఇలాంటి అపప్రచారాల కు అవకాశం కల్పించవద్దని సుప్రీంకోర్టు నూతన ఆశ్రయించినట్టు ఈ పథకం మామూలను ఎన్నికల తర్వాత చేపట్టాలని కోరినట్లు తెలిపారు ఎన్నికల్లో మైనింగ్ దొంగలకు, నూటికోరులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని,ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు చంద్రగిరి శాసనసభ్యుడు మాడాల్ విరూపాక్షప్ప నివాసం కార్యాలయం సోదాలు చేసిన లోకాయుక్త పోలీసులు కోట్లాది రూపాయలు స్వాధీనం చేసుకున్నట్టు,

ఇలాంటి అక్రమార్కులకు ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు. విలేకరుల సమావేశంలో శనివారా చాగమూ రైతు పర పోరాట నాయకుడు న్యాయవాది మల్లికార్జున రెడ్డి, పోరాట నాయకులు శ్రీశైల ఆల ద హళ్లి, నాగరాజు స్వామి, టిఎం శివకుమార్, మల్లికార్జున బట్రల్లి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మూలమనే ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అగలి, మార్చి 8, మనం న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో అగలి మండలములో డాక్టర్ గాయత్రి మరియు కార్యకర్తలతో కలసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలతోసమావేశం ఏర్పాటు చేసి మహిళల హక్కులు చట్టాలు గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వం మహిళలు కోసం ఎన్నో చట్టాలను అమలు చేస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. వివిధ రంగాల్లో రాణించిన మహిళలు దేశ నాయకుల పేర్లు చేపతు బెటి బచవహో బెటి బడవవో అనే నినాదంతో వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ఏ ఎన్ ఎం , ఆశ వర్కర్స్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత



గుంతకల్లు, మార్చి 8, మనం న్యూస్ : స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో గుంతకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు కర్ణాటక మద్యం విక్రయాలపై ఎస్పీ మరియు ఏఎస్పీ సెబ్ అనంతపూర్ వారి ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడమైనది ఈ దాడులలో వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామానికి చెందిన సుధామణి అనే మహిళను హనుమాన్ సర్కిల్ వద్ద అదుపులోకి తీసుకుని ఆమె నుంచి 192 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొనడం అయినది సదరు మహిళపై కేసు నమోదు చేసి గుంతకల్ కోర్టు వారి ఎదుట హాజరు పరిచి రిమాండ్ కు పంపడమైనది గుంతకల్ సెబ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా కర్ణాటక మద్యం నాటు సారాయి అక్రమ ఇసుక మరియు మట్కా జూదం తదితర నేరాలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపించడం జరుగుతుందని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్ హెచ్చరించడం అయినది దాడులలో సెబ్ ఎస్సై చంద్రశేఖర్ సిబ్బంది రామాంజులు వీరారెడ్డి ఉమామహేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు

## స్త్రీ మూర్తిని గౌరవించినప్పుడే మనిషి జన్మ సార్థకమవుతుంది

మడకశిర, మార్చి 8, మనం న్యూస్: స్త్రీమూర్తిని గౌరవించినప్పుడే మనిషి జన్మ సార్థకం అవుతుందని సృష్టి నేర్పిన సత్యం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠకులకు 'మనం' అందించిన ప్రత్యేక శీర్షిక. త్వత్కళా సర్వయో షితా ప్రతి స్త్రీలోని కళ ఉందమ్మా (ఇంద్రు డు)దీనిని బట్టి స్త్రీలను జగన్మాతగా గౌరవించాలి అనే మాట మన ఋషులు చెప్పున్నటువంటి మా ట.మహాకాళీ, మహాలక్ష్మీ, మహాసరస్వతీ, గాయ త్రి, రాజరాజేశ్వరి, మొదలైన దివ్య మూర్తులుగా ఉన్న జగన్మాత ఈ విశ్వంలో ప్రతి స్త్రీలో తానే విభూతిగా ప్రకాశిస్తున్నది. కనుక అమ్మవారి అనుగ్రహం కావాలంటే మొదట స్త్రీని గౌరవించడం చేతనవ్వాలి. (దేవీ భాగవతం).స్త్రీని బాధపెట్టేవారు, స్త్రీపట్ల పరుషంగా మాట్లాడేవారు, దేవీ పూజ



చేయడానికి కూడా అర్హులు కారు. వారు అమ్మవారి అనుగ్రహానికి నోచుకోరు.స్త్రీని అవమానించితే ఆ వ్యక్తికి ప్రగతి ఉండదు సరికదా సమూల నాశనం అవుతాడు అని చెప్పడానికి భారతదేశంలో రెండు ఇతిహాసాలు పుట్టాయి.స్త్రీల పట్ల గౌరవాన్ని కలిగించవలసిన బాధ్యత స్త్రీదే. ప్రతి తల్లీ తన కొడుకులకి స్త్రీని ఎలా గౌరవించాలో నేర్పాలి. అలాంటి సంస్కారం నేర్పకపోవడం వల్లనే స్త్రీ పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ యువత కామ దృష్టితో వెళ్ళడం తగుల బెట్టడం, నాశనం చేయడం, హింసించడం చేస్తున్నారు.పరనారీ సోదరా అని అద్భుతంగా అంటారు రామచంద్ర మూర్తిని వర్ణిస్తూ త్యాగరాజస్వామి వారు.చదువులకని వెళ్ళి అక్కడ సంస్కారం తప్పి ప్రవర్తించారంటే అలాంటి పిల్లలని కన్నతల్లిదండ్రులు, వాళ్ళకి విద్యలు నేర్పుతున్న అధ్యాపకులు కూడా బాధ్యులే.కేవలం చదువులు నేర్పడమే కాకుండా సంస్కారం నేర్పగలగాలి. స్త్రీ కేవలం సౌందర్య స్వరూపం, విలాస స్వరూపం కాదు శక్తి స్వరూపం. అనేకమంది రాక్షసులు విజ్రుంభిస్తే దేవతలు అసహాయులు అయినప్పుడు దేవతలకు అభయమిచ్చి సమస్త లోకాలనూ కాపాడడానికి అతి దుష్టులైన రాక్షసులను సంహరించింది స్త్రీమూర్తియే. సమాచార సేకరణ కె.సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు.

## హోలీ పండుగను సంబరంగా జరుపుకున్న విదేశీయులు



బళ్ళారి, మార్చి8, మనం ప్రతినిధి: హోలీ పండుగ సందర్భంగా బుధవారం, గ్రామీణ ప్రాంత ప్రజలతో చేరి విదేశీయులు రంగులు పూసుకుని ఉత్సాహంగా ఆచరించారు. విశ్వవిఖ్యాతక పర్యాటక కేంద్రం, హంపి వీక్షణ కోసం వివిధ దేశాల నుంచి విచ్చేసిన విదేశీయులు, మన దేశ యువతతో కలిసి హంపి, గంగావతి సమీపంలోని ఆనే గుంది ప్రాంతాలలో, విదేశీ మహిళలు వీధుల పైకి వచ్చి రంగులు వేసుకుని ఆనందంగా హోలీ పండుగనుజరుపుకున్నారు.

## జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో సన్మానం అందుకున్న కదిరి డిపో కండక్టర్



కదిరి, మార్చి 8, మనం న్యూస్: 2022 సంవత్సరములో అత్యున్నత ప్రతిభతో పల్లె వెలుగు బస్సులలో అత్యధిక ఆదాయము తెచ్చినటువంటి కదిరి డిపో కి చెందిన కండక్టర్ ఎం.లక్ష్మి నరసమ్మ సేవలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కడప ఆర్టీసీ రీజినల్ డైరెక్టర్ గోపినాథ్ రెడ్డి చేతుల మీదుగా లక్ష్మి నరసమ్మకు 500 రూపాయల నగదు అవార్డు. ప్రశంసా పత్రము ఇచ్చి సత్కరించాడు..కడప జోన్లో గల 53 డిపోల లో కదిరి డిపోకు చెందిన మహిళా కండక్టర్ లక్ష్మినరసమ్మ కు అవార్డు దక్కడం హర్షించదగ్గ విషయమని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు హరి మోహన్ .బైరిశెట్టి .ఎన్వి రమణ రామకృష్ణ. నారాయణస్వామి. తదితరులు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు పంపిణీ కార్యక్రమంలో జోనల్ అధికారులు అజంతుల్లా. హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు

## కణేకల్ మండలంలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కణేకల్, మార్చి 8 (మనం న్యూస్): మానవ హక్కుల అవగాహన సంఘం వ్యవస్థాపకులు, నేషనల్ చైర్మన్ కాసుల కోన య్య, అనంతపురం జిల్లా చైర్మన్ కోనంకి ప్రకాష్ నా యుడు, కళ్యాణ్ దుర్గం డివిజన్ చైర్మన్ లోక్ నాథ్, రా యదుర్గం నియోజకవర్గ చైర్మన్ దివాకర్ ఆదేశాల మేర కు కనేకల్ మండల మహిళా చైర్మన్ వంద్రమ్మ ఆధ్వ ర్యంలో కణేకల్ మండల పరిధిలోని 43 ఉడే గోళం గ్రామంలో జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనేకల్ మండల చైర్మన్ ఓబులేసు హాజరయ్యి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల మధ్యన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కనేకల్ చైర్మన్ ఓబులేసు మాట్లాడుతూ మానవ హక్కులు అంటే ఏమిటి, సమాజంలో మహిళలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఏంటి. మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై పలు



అంశాలపై కార్యక్రమంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో కనేకల్ మండలం మహిళా చైర్మన్ వంద్రమ్మ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కొరకు ఎన్నో చట్టాలు తెచ్చినప్పటికీ దేశంలో, రాష్ట్రంలో ఎక్కడ కూడా అత్యాచారాలు ఆగడం లేదని, మహిళలను వేధింపులకు గురి చేస్తూ హింసిస్తూ అనేక రకాలుగా ఇబ్బందులు కు గురి చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దిశా చట్టం నిర్భయ చట్టాలు, ఫోక్స్ చట్టాలు ఎన్నో ఉన్నప్పటికీ మహిళలు పైన నిరంతరం దాడులు జరుగుతున్నప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందాయని, అయితే మహిళలను గౌరవించాలని పెద్ద పెద్ద అక్షరాలతో రాయడమే చూసాము గాని మహిళకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు. ఇప్పటినుండి అయినా మహిళల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించి రక్షణ కల్పించాలని ఆమె ప్రభుత్వాలని కోరారు.

## సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే





నాగారం, మార్చి 8(మనం న్యూస్): మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో మంగళవారం శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి–సునిత దంపతులు, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్–కమల దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి మేళతాళాలు, డప్పు, చప్పుల మధ్య స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఆనంతరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి గుంటకండ్ల సునిత, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మాణిమాల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగాణంలో 1200మందికి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు ఛైర్మన్ కట్టా శేఖర్‌రెడ్డి–రేణుక దంపతులు, గుంటకండ్ల రమేష్‌రెడ్డి దంపతులు, మహేష్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, వేమన్ రెడ్డి, ఎంపీపీ కూరం మణివెంకన్న, తిరుమలగిరి మార్కెట్ ఛైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్, వైస్ ఛైర్మన్ యానాల రాంరెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ గుండగాని అంబయ్య, మండల అధ్యక్షుడు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య, దేవాలయ కమిటీ ఛైర్మన్ ఆవుల సతీష్‌యాదవ్, వైస్ ఛైర్మన్ మామిడి మల్లయ్య, సర్పంచ్ గట్టు నర్సింహారావు, ఉపసర్పంచ్ ఎర్ర నరేష్, ఎంపీటీసీ జంపాల శోబారాణిరాజు, జిల్లా నాయకులు తాటికొండ సీతయ్య, పొదిల రమేష్, ఎర్ర యాదగిరి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి
- బీబీనగర్ లోని పీహెచ్ సీ లో మహిళా ఆరోగ్య పథకం ప్రారంభం.. - పాల్గొన్న జడ్పీచైర్మన్ సందీప్ రెడ్డి, కలెక్టర్ పమేల సత్పతి



బీబీనగర్, మార్చి 8 (మనం న్యూస్) : మహిళలు అనారోగ్య భారిన పడి ఇబ్బందులు పడకుండా ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళ పథకంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, కలెక్టర్ పమేల సత్పతితో కలిసి ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం రోజున ఇలాంటి కార్యక్రమం నిర్వహించుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆనంద జీవితంగా ముందుకు సాగుతుందన్నారు. ఆరోగ్య మహిళ పథకాన్ని ప్ ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమ ంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, డిహెచ్ఎంఓ మల్లికార్జున్, డిప్యూటీ డిహెచ్ఎంఓ శిల్పిని, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రశాంత్, ఎంపీడీఓ శ్రీవాణి, మండల వైద్యాధికారి యాదగిరి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, కార్యదర్శి చింతల సుదర్శన్, ఎంపీటీసీలు గోరుకంటి బాలచందర్, మూడావత్ వాణివీరునాయక్, గుంటిమీది అండాలు అశోక్, సర్పంచులు మన్నె రాజెందర్, సప్పిడి భారతమ్మ సంజీవరెడ్డి, నాయకులు కొంతం లింగయ్య గౌడ్, నారగోని మహేష్ గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, చీర ఐలయ్య, బొడ్డు అంజయ్య గౌడ్, దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంజాల రమేష్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, బింగి శ్రీనివాస్, జక్కి నగేష్, శెట్టి నరేష్, మోయిన్, ఎలుగుల నరెందర్, జమ్మిగారి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## 40 లక్షల మంది మహిళలకు ఆసరా పెన్షన్‌లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళ పక్షపాతి
- బాలికల చదువులు కోసం గురుకుల పాఠశాలు ,కాలేజ్‌లను ఏర్పాటు చేశారు
- విలేకరుల సమావేశంలో గుత్తా సుఖేందేర్ రెడ్డి



నల్లగొండ, మార్చి 8 (మనం ప్రతినిధి) : 40 లక్షల మంది మహిళలకు ఆసరా పెన్షన్ లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. మహిళల పక్షపాతి అని, వారి అభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. బాలికల చదువు కోసం అనేక పాఠశాలలో, కళాశాలలు ఏర్పాటు చేశారని అన్నారు . సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేయాలని చూస్తుంటే ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక ఆయనకు వ్యతిరేకంగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు.

### మహిళా రక్షణ, హక్కుల విషయంలో

# భారతదేశానికే తెలంగాణ రాష్ట్రం నమూన : మంత్రి



సూర్యాపేట, మార్చి 8 మనం ప్రతినిధి : మహిళా రక్షణ, హక్కుల విషయంలో భారత దేశానికే తెలంగాణ రాష్ట్రం నమూనగా మారిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో అన్ని రంగాలలో మహిళలకు సిఎం కేసిఆర్ పెద్ద పీట వేస్తున్నారని, మహిళలు అనుకుంటే సాధ్యం కానిదేదిలేదని అయితే వారికి కావాల్సింది ప్రోత్సహం అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళల అభ్యున్నతి, సాధికారిత, సంక్షేమం, అభివద్ధే లక్ష్యంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారని, ఆడబిడ్డలకు అండగా కేసిఆర్ అన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్‌తో ఆర్థిక భరోసే కాక బాల్య వివాహాలకు చెక్ పెట్టిన ఘనత కేసిఆర్‌కే దగ్గుతుందన్నారు. రాష్ట్రంలో షీ టీమ్స్‌తో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయ, ప్రతి పథకానికి మహిళల పట్ల కేసిఆర్‌కు ఉన్న ఆధరాభిమానాలకు నిదర్శనం అన్నారు. ఇదే కాక ఆడపిల్లలు తల్లి కడుపులో ఎదుగుతున్న దశ నుండి జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివాహం, వికాసం, సాధికారత లక్ష్యంగా గొప్ప పథకాలను అమలు చేస్తు ముఖ్యమంత్రి కేసిఆర్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో ఉన్న 14201 మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజి కింద రూ. 750 కోట్ల చెక్‌ను మంత్రి అందజేసి, గత 15 సంవత్సరాలుగా మండలంలోని మహిళా సమభావన సంఘాలకు సంబంధించి ఐకేపి అకౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కందుకూరి జ్యోతిని సన్మానించారు. అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రారంభించారు. ఆరోగ్య మహిళ పథకం ద్వారా 8 రకాల చికిత్సలు అందుబాటులో ఉంటాయని పేర్కోనారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యాయాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావు, అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, పిడి కిరణ్, మున్సిపల్ ఛైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, తదితరులు పాల్గోన్నారు. తిరుమలగిరిలో మహిళా సాధికారిత కొరకు పని చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అని మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొమ్మినేని స్రవంతి అన్నారు. బుధవారం అంతర్జాతీ మహిళ దినోత్సవం సందర్భంగా మార్కెట్ యార్డులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మార్కెట్ స్వీపర్లు కార్మికులను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు, అధికారులు తదితరులు పాల్గోన్నారు. అనంతరం విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిపి మున్సిపల్ ఛైర్ పర్సన్ పోతురాజు రజిని, స్నేహలతలు ఉత్తమ ఎఎన్ఎమ్‌లతో పాటు మున్సిపల్ సిబ్బందిని బుధవారం ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ



కార్యక్రమంలో పిఎసి ఛైర్మన్ పాలెపు చంద్రశేఖర్, ఎంఈఓ శాంతయ్య, హెచ్ఎం ఆశోక్‌రెడ్డి, ఉపాధ్యయులు తదితరులు పాల్గోన్నారు.

తుంగతుర్తిలో.. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్ కూమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమంలో పాల్గోని ప్రసంగించారు. అన్నిట్లో సమానంగా ఉన్నప్పుడే మహిళలు సాధికారిత సాధించడం జరుగుతుందని, దీంతో మహిళలు ఆర్ధిక స్థితిగతులు బాగుపడటంతో పాటు సమాజ ం అభివృద్ది చెందుతుందని చెప్పారు. మహిళల పట్ల పురుషుల ఆలోచన దోరణీ మారినపుడే స్త్రీలు అందల ఎక్కుతారని స్త్రీలను గౌరవించిన చోటే దేవతలు కొలువై ఉంటారని



పేర్కోన్నారు. ఏ దేశ మహిళలకు లేని గౌరవం భారతీయ మహిళలకే ఉన్నదని తల్లిగా, సోదరిగా, భార్యగా, స్నేహితురాలిగా, మహిళలు జీవితంలో గొప్ప పాత్రను పోషిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టి వారు ఆర్ధికంగా బలపడేందుకు రూ. 750 కోట్లకు పైగా వడ్డీలేని



రుణాలను ప్రభుత్వం విడుదల చేసిందని, దీనిలో భాగంగానే నియోజకవర్గంలోని 6 మండలాలలో రూ. 7,28,30000 వడ్డీలేని రుణాలను అందించడం జరిగిందని తెలిపారు. స్త్రీనిధి ద్వారా రూ.20 వేల కోట్లను మంజురు చేసిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందని కొనియడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్ పర్సన్ గుజ్జా దీపికా, అధనపు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు, తిరుమలగిరి మున్సిపల్ ఛైర్ పర్సన్‌పోతురాజు రజిని, మార్కెట్ ఛైర్ పర్సన్ స్రవంతి, తుంగతుర్తి, నాగారం, అర్వపల్లి నుతనకల్, మండలాలకు చెందిన ఎంపిపిలు, నాగమణి, కవిత, మన్యం రేణుకా, సిడిపిఒస్ శ్రీజా, అధికారులు జడ్పీటిసిలు, దావుల వీర ప్రసాద్, కందాల దామోదర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అంగన్‌వాడీ ఆయాలు, టీచర్లు తదితరులు పాల్గోన్నారు. మహిళల్లో అనంత శక్తి దాగిఉందని 23వ వార్డు కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యజానీ అన్నారు. బుధవారం ఆమె వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పారి శుధ్య కార్మికులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎమ్‌ల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాగంటి అయ్యన్న, పిడమర్తి శంకర్, రాజు, తదితరులు పాల్గోన్నారు. రోమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ సుప్రజ అన్నారు. బుధవారం పట్టణంలోని అంతర్జాతీయ మహిళ దినోత్సవం సంద ర్భంగా మహిళలకు రోమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌చ ంద్ర, సిబ్బంది శ్రీనివాస్, లింగరాజు, రాజేష్, వేణు, కృష్ణవేణి, నజీమా,లక్ష్మీ, మౌనికా తదితరులు పాల్గోన్నారు.

# సమానహక్కు ఉద్యమంలా కొనసాగాలి

మహబూబాబాద్, మార్చి 8 (మనం ప్రతినిధి): మహిళల భాగస్వామ్యం పెంచేందుకు సమాన హక్కును ఉద్యమంలా కొనసాగిస్తేనే తప్ప తగిన న్యాయం చేయకూరదని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత అభిప్రాయపడ్డారు. బుధవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శశాంక ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మహబూ బాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ లతో కలిసి ఎంపీ కవిత పాల్గొన్నారు.సభకు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తూ పార్లమెంట్ సభ్యు రాలు మాలోత్ కవిత మాట్లాడారు.సమాన హక్కు ప్రకటించిన పొందలేకపోతున్నామన్న భావన మహిళల్లో ఉండిపోయిందని ఉద్యమంలో కొనసాగిస్తేనే భాగస్వామ్యాన్ని అందుకోగలుగు తామని నొక్కి వక్కాణించారు.తన ప్రస్థానం తన తండ్రి ప్రోద్బలంతోనే కొనసాగిందని తద్వారా భర్త సహకారం కూడా లభించిందని అందువలననే ఈ స్థాయికి చేరుకోకలిగాను అన్నారు.ప్రతి మహిళకు ఆత్మ స్థైర్యం పెంపొందించేది విద్యనేనని విద్య తోనే ఏదైనా సాధించగలు గుతామన్నారు. అన్ని రంగాలలో పోటీ పడగలుగుతామన్నారు వ్యాపారం లో రాణించగలుగుతామన్నారు.తండాల్లోనే మార్పు వచ్చిందని ప్రభుత్వం కూడా కెసిఆర్ కిట్టు ఆసరా పెన్షన్లు స్త్రీ నిధి బ్యాంకు లింకేజీ వంటి పథకాలతో మహిళలను ప్రోత్సహిస్తున్నారని వాటిని అందిపు చ్చుకునే అవకాశం మాత్రం అంతంత మాత్రంగానే ఉందని వీటన్నిటిని గెలుపు సాధించేందుకు విద్య ఒక్కటే మార్గమన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా భాగస్వామ్యమే ఎక్కువగా ఉందన్నారు మంత్రిగా పార్లమెంటు సభ్యురాలుగా జడ్పీ చైర్ పర్సన్‌గా ప్రజాప్రతినిధులుగా అధికారులుగా అన్ని రంగాలలో పోటీ పడటం సంతోషకరంగా ఉందన్నారు ఎంపీపీలు 16 మంది ఉండగా అందులో 12 మంది మహిళలని జడ్పిటిసిలు 16 మంది ఉండగా 11 మంది మహిళలేనని సర్పంచులు 461 మంది ఉండగా అందులో 265 మంది మహిళలేనని ఎంపీటీసీలు 191 మంది ఉండగా అందులో 116 మహిళలేనని ఉద్యోగులలో కూడా 30% మహిళలే ఉన్నారన్నారు.1908 లో ఓటు హక్కు ఎంతోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం కి పునాది పడిందని సమానత్వం కల్పించిన సమానంగా రాణించలేకపోతున్నారన్న భావన ప్రతి ఒక్కరికి ఉందన్నారు అందుకు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సిన అవస రం ఉంది అన్నారు ఐక్యరాజ్యసమితి మహిళల సమానత్వం కోసం కృషి చేసిందని, మహిళలందరూ ఉద్యమిస్తేనే సాధ్యమవుతుంద న్నారు.తన తల్లి సహకారంతోనే కలెక్టర్‌ను కాగలిగానన్నారు. మహిళలు తాము తక్కువ అన్న భావన విడనాడాలన్నారు విద్యతో ఆత్మస్థైర్యం ఏర్పడుతుందని స్వతంత్రత పొందుతామని



తద్వారా సాధికారత సాధించగలుగుతామ న్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ మహిళల స్థితిగతులు మెరుగయ్యాయని మరింత మెరుగయ్యేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసు కుంటూ తోటి మహిళలను ఎదిగేలా కోర్కోవాలని అన్నారు మహిళల సేవలు ఎనలేనివని ఎంత పొగిడినా తక్కువేనన్నారు సమాజంలో రాణిస్తున్నామంటే మహిళలే కారణమన్నారు చిన్నంతనం నుండి ధైర్యసహసాలు నూరి పోస్తూ చైతన్యవంతులుగా తీర్చి దిద్దుతూ స్ఫూర్తిదాయక సందేశాలను అందించడం గొప్ప విశేషం అన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ తల్లి తండ్రి గురువు దైవం అని సరోజినీ ఝాన్సీ రుద్రమ్మ ఐలమ్మ వంటి మహిళలే కాక పూర్ణ వంటి మహిళ కూడా ఎవరెస్టును అధిరోహించి మహిళల్లో ఆత్మ స్థైర్యం పెంపొందించింది అన్నారు.మహిళలు క్షణికావేశ ములో జీవితాలు కోల్పోవడం సమంజసం కాదన్నారు ఆలోచన ఉండాలని భవిష్యత్తు చాలా ఉందన్నారు ఆడవాళ్లు కన్నీళ్లు కారిస్తే మగవారు గుండెల్లో బాధ అనుభవిస్తారని అందరూ సమానమే నన్ను భావన ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు పావలా వడ్డీ రుణాలుతో మహిళల కుటుంబాలు ఆర్థికపరంగా వ్యాపారాలు చేపట్టి రాణించాలన్నారు. అనంతరం వివిధ రంగాలలో పోటీ పడుతూ రాణిస్తున్న మహిళలను 40 మందిని ఎంపిక చేసి శాలువా లను కప్పి మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు అభిలాష అభినవ్ డేవిడ్ జడ్పీ సీఈవో రమాదేవి బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ నాగవాణి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి మహబూబాబాద్ తాసిల్దార్ నాగ భవాని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీశుడికి వైభవంగా నిత్య పూజలు

- స్వామివారి నిత్య రాబడి రూ. 19,95,069



యాదగిరిగుట్ట, మార్చి 8 (మనం న్యూస్): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామికి బుధవారం నిత్య విధి కైకర్యాలు వైభవంగా నిర్వహించారు. వేకువ జామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొల్పిన అర్చకులు గర్భాలయంలో కొలువుదీరిన స్వయంభులను సువర్ణ ప్రతిష్ట అలంకారమూర్తులను పంచామృతాలతో అభిషేకించి తులసీదళాలతో అర్పించారు. ప్రధాన ఆలయ మొదటి ప్రాకారమంటపంలో తిరుకల్యాణోత్సవం నిర్వహించారు. ప్రధానాలయ ముఖమండపంలో సువర్ణ పుష్పార్చనలు అష్టోత్తరాలు సాయంత్రం అలంకార జోడు సేవలు సహస్రనామార్చనలు పూజలు కొనసాగాయి. కొండపైన కొలువుదీరిన శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివుడికి రుద్రాభిషేకము ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనుబంధ ఆలయం పాత గుట్ట ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాత గుట్ట లో కొలువుదీరిన స్వయంభు మూర్తులకు నిజాభిషేకం నిత్యార్చనలు నిత్య తిరుకల్యాణోత్సవాలు ఆగమశాస్త్ర రీతిలో కొనసాగాయి. నిత్య ఆదాయం 19,95,069........ యాదగిరిగుట్ట దేవస్థానం కు వివిధ శాఖల నుండి వచ్చిన ఆదాయం 19,95,069 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# తెలంగాణ ఆడపడుచులు రాణి రుద్రమదేవి స్వరూపాలు

- లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కొని మహిళా జాతిని కించపరచడం సిగ్గుచేటు
- స్కామ్ చేసి సానుభూతి కోసం వెతుకుతున్న కవిత
- ఈడితో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు
- చట్టం పని చట్టం చేసుకుపోతుంది
- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాక టౌన్, మార్చి 8, మనం న్యూస్ : రజాకార్ల పాలనలో నుండి విముక్తి సాధించడానికి ఎంతో మంది మహిళలు రాణి రుద్రమదేవి స్వరూపాలుగా వీరోచిత పోరాటం చేసి, అనంతరం ఆంధ్రా పెత్తందార్ల పాలన నుండి తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కల్పించడంలో తెలంగాణ మహిళలు కీలక భూమిక పోషించారని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. నిన్నగాక మొన్న వచ్చి అడ్డదారిలో ఎమ్మెల్సీ పదవి చేజిక్కించుకొని చేసిన లిక్కర్ స్కామ్‌లో కవిత దొరికిపోతే నేడు యావత్ రాష్ట్ర మహిళా సమాజాన్నే ఈడి కించపరుస్తుందని మాట్లాడడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. ఢిల్లీ లిక్కర్



స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ తెలంగాణ మహిళా సమాజాన్ని కించపరుస్తున్నారని మాట్లాడిన కవిత మాటలను నిరసిస్తూ ఎమ్మెల్యే రఘునందన్‌రావు దుబ్బాకలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మహిళామణులు రాణి రుద్రమదేవి, చాకలి ఐలమ్మ, సమ్మక్క సారలమ్మల స్ఫూర్తితో ఎన్నో వీరోచిత పోరాటాలు నిర్వహించి నేడు వీర వనితలుగా నిలుస్తున్నారన్నారు. కానీ మహిళా జాతికి అవమానం కలిగించేలా సీఎం కూతురు కవిత ఢిల్లీలో లిక్కర్ దందా జరిపి, అందులోని లొసుగుల ద్వారా బయట పడిన అవినీతిపై ఈడి విచారణ సందర్భంగా కవితకు నోటీసులు అందిస్తే అందుకు తెలంగాణ మహిళా జాతిని కించపరుస్తున్నారని మాట్లాడడం బిఆర్ఎస్ నాయకులకు, ఎమ్మెల్సీ కవితకు సరికాదన్నారు. లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కున్న కవితకు, తెలంగాణ మహిళా ప్రజానీకానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత భేదం ఉందని అభివర్ణించారు. ఈడి విచారణకు , కేంద్ర ప్రభు త్వానికి ఎలాంటి సంబంధం లేదని, చట్టం తన పని తాను చేసుకుని పోతుందన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, విచారణ కోసం నోటీసులు ఇచ్చినంత మాత్రాన కేంద్ర ప్రభుత్వమే చేయిస్తుందని నిందలు వేయడం ఎంత వరకు సమంజసమని, అంత భయం లేనప్పుడు ఎలాంటి ఆరోపణలు లేకుండా నేరుగా ఈడి ముందు హాజరై తమ నిజాయితీని చాటుకుంటే బాగుంటుందన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో వచ్చిన నోటీసును కవితకు వచ్చిందిగానే చూడాలి తప్ప తెలం గాణ ఆడపడుచులకు వచ్చిన నోటీసుగా చూడరాద న్నారు. ఢిల్లీలో సౌత్ గ్రూప్ పేరిట పిళ్లై తదితరులు కలిసి చేసిన వ్యాపారంలో వచ్చిన అవకతవకలపై ఈడి నోటీ ఇచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తమ ఆస్తులను పెంచుకోవడానికి అక్రమంగా లిక్కర్ దందాను ఎంచుకున్నారని, నేడు నోటీసులు రాగానే రోడ్డుపైనకు వచ్చి ధర్నాలు, రాళ్లు రువ్వడాలు చేయమని పిలుపుని వ్వడం చాలా బాధాకరమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో తెలంగాణ రాష్ట్రంలో మరో నియంత పాలన సాగుతుందన్నారు. కవితకు తాను ముందుగానే అరెస్ట్ అవుతాననే విషయం తెలుసునని, అవినీతిలో విచారణ ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరు కవిత పేరునే ప్రస్తావి స్తుంటే కాదని ఏ విధంగా చెప్తారని ఆయన ప్రశ్నించారు. 2014 నుండి 2018 వరకు రెండుసార్లు సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రభుత్వంలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి లేదని, ఆనాడు ఈ విషయంపై ఎందుకు నోరు విప్పలేదని, నేడు జనాభాలో 33 శాతం శాతం మహిళలకు రిజర్వేషన్‌లు ఇవ్వాలని మంత్రుల కేబినెట్‌లోకి ఏడుగురు మహిళలను తీసుకోకపోతే రాజీనా మా ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. గతంలో ఎంపిగా ఉన్న కవిత ఏనాడు కూడా మహిళా బిల్లు కల్పించాలని నోరు మెదపలేదని, రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా రిజర్వేషన్ కల్పించాలని ఎందుకు ఒత్తిడి చేయలేద న్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌పై నిజంగా బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే బిఆర్ఎస్ ఎంపిలతో పార్లమెంట్‌లో లేవనెత్తి బిల్లు పాస్ అయ్యే విధంగా సహకరించాలన్నారు. తెలంగాణ ఆడపడుచులు ఏనాడూ సారా అమ్మి బ్రతకాలని కోరుకోలేదని, కానీ నేడు కవిత ఢిల్లీలో లిక్కర్ స్కామ్ చేసి తెలంగాణ ఆడపడుచుల పరువు తీసిందన్నారు. ఏ తప్పు చేయకపోతే భయం ఎందుకు, వాయిదాలెందుకు నేరుగా ఈడి ముందు హాజరై తమ నిజాయితీని నిరూపించుకుంటే తామే అభినందిస్తామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏనాడూ మహిళలను తక్కువ చేసి చూడలేదని, మహి ళలకు అందాల్సిన రిజర్వేషన్‌లను చక్కగా అందిస్తూనే వస్తుందని, ఖుద్దు తెలంగాణ గవర్నర్‌గా మహిళనే నియమించింది గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వంపై, బీజేపి పార్టీపై ఎన్ని ఆరోపణలు చేసినా ఎలాంటి నష్టం లేదని, చట్టానికి కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, చట్టం తనపని తాను చేసుకుపోతుందని, ఈ విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు గమనించాలన్నారు.

# నాలుగో టెస్టుకు మోదీ..

## ఆస్ట్రేలియా ప్రధానితో కలిసి మ్యాచ్ వీక్షణ



అహ్మదాబాద్: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా గురువారం నుంచి భారత్-ఆస్ట్రేలియా మధ్య అహ్మదాబాద్‌లో ఆరంభమయ్యే ఆఖరిదైన నాలుగో టెస్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక అతిథిగా హాజరు కానున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోని ఆల్బనీస్‌తో కలిసి ఆయన మ్యాచ్‌ను వీక్షించబోతున్నారు. ప్రపంచంలోనే పెద్దదైన నరేంద్ర మోదీ స్టేడియం సామర్థ్యం 1,32,000. కానీ ఒక మ్యాచ్‌కు హాజరైన అభిమానుల లెక్కల్లో మెల్బోర్న్ స్టేడియం (1,00,024)ది ఇప్పటిదాకా రికార్డుగా ఉంది. నాలుగో టెస్టులో అహ్మదాబాద్ మైదానం కనీసం 95 శాతం నిండినా.. మెల్బోర్న్ రికార్డు బద్దలు కావడం ఖాయం. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో తొలి రెండు టెస్టులను భారత్ నెగ్గగా.. మూడో టెస్టులో ఆసీస్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.

# జడేజాతో కష్టం..

## ప్రతి బంతికి అప్పీల్ చేయమంటాడు

### కెప్టెన్ రోహిత్ శర్మ



న్యూఢిల్లీ: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో మొదటి రెండు టెస్టుల్లో విజయం సాధించి మంచి ఊపు మీదున్న టీమ్‌ఇండియాకు మూడో టెస్టులో కంగారులు షాకిచ్చారు. స్పిన్ అస్త్రంతో చెలరేగి భారత్ను ఓడించారు. ఈ మ్యాచ్‌లో స్వయం తప్పిదాలు కూడా టీమ్‌ఇండియా ఓటమికి కారణమయ్యాయి. మూడో టెస్టులో డీఆర్ఎస్‌లను సరిగ్గా వినియోగించుకోలేదు. మొదటి రోజే అన్ని రివ్యూలను వినియోగించుకుని తర్వాత సమీక్ష అవకాశాలు లేక ఇబ్బందిపడింది. మూడో టెస్టులో డీఆర్ఎస్ విషయంలో భారత్ సరైన నిర్ణయాలు తీసుకోలేదని, నాలుగో టెస్టులో ఈ తప్పిదాలను సరిదిద్దుకుంటామని కెప్టెన్ రోహిత్ శర్మ చెప్పాడు.'అవును మేం గత మ్యాచ్‌లో డీఆర్ఎస్ విషయంలో సరైన నిర్ణయాలు తీసుకోలేదని అంగీకరిస్తున్నాం. డీఆర్ఎస్‌కు వెళ్లడం కష్టం. ముఖ్యంగా రవీంద్ర జడేజాతో. అతను ప్రతి బంతిని ఔట్ అని భావిస్తాడు. ఆ మ్యాచ్‌లో చేసిన తప్పులను నాలుగో టెస్టులో సరిదిద్దుకుంటామని ఆశిస్తున్నాం. దీనిపై మేం చర్చించుకుంటాం. ఈ మ్యాచ్లో డీఆర్ఎస్‌ను సరిగ్గా వినియోగించుకుంటామని భావిస్తున్నాం' అని రోహిత్ శర్మ వివరించాడు. మార్చి 9 నుంచి అహ్మదాబాద్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య నాలుగో టెస్టు ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా విజయం సాధించి సిరీస్‌ను 3-1 తేడాతో కైవసం చేసుకోవడంతో పాటు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు దూసుకెళ్లాలని టీమ్‌ఇండియా భావిస్తోంది.

# రెండున్నర రోజుల్లోనే ముగింపా..?

## టెస్టు మ్యాచ్ అంటే అలా ఉండాలి: గంభీర్



న్యూఢిల్లీ: బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో మూడు టెస్టులు కేవలం రెండున్నర రోజుల్లోనే ముగిశాయి. స్పిన్ పిచ్‌లతో తొలి రెండు టెస్టుల్లో ఆసీస్‌ను మట్టికరిపించిన టీమ్‌ఇండియా.. మూడో మ్యాచ్‌లో మాత్రం ఓటమిని చూసింది. అయితే, నాలుగు టెస్టుల సిరీస్‌లో ఆసీస్‌పై 2-1 ఆధిక్యంలో భారత్ కొనసాగుతోంది. గురువారం నుంచి అహ్మదాబాద్ వేదికగా నాలుగో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. మూడో టెస్టు జరిగిన ఇండోర్ మైదానానికి ఐసీసీ మూడు డీమెరిట్ పాయింట్లను కేటాయించింది. అయితే, టెస్టు మ్యాచ్‌లు కేవలం రెండున్నర రోజుల్లోనే ముగియడంపై మాజీ క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజాగా టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ కూడా పిచ్ పరిస్థితి, టెస్టులు త్వరగా ముగియడంపై కీలక వ్యాఖ్యలు చేశాడు.''టర్నింగ్ ట్రాక్స్ మీద ఆటడం చాలా కష్టమని నాకూ తెలుసు. కానీ, కేవలం రెండున్నర రోజుల్లోనే టెస్టులు ముగియడం మాత్రం సరైందికాదు. ఎప్పుడైనా సరే పోటాపోటీగా మ్యాచ్ల ముగింపు ఉండాలని కోరుకుంటాం. దానికి ఉదాహరణ.. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఇంగ్లాండ్, న్యూజిలాండ్ టెస్టు మ్యాచ్నే తీసుకోండి. ఒక్క పరుగు తేడాతో కివీస్ విజయం సాధించింది. ఒకవేళ అలా కాకపోయినా.. కనీసం 4వ లేదా 5వ రోజుకైనా మ్యాచ్ సాగాలి. అంతేకానీ, కేవలం రెండున్నర రోజుల్లోనే టెస్టు పూర్తి కావడం మాత్రం బాగాలేదు'' అని చెప్పాడు.గతతరం ఆటగాళ్లతో పోలిస్తే ఇప్పటితరం ప్లేయర్లు స్పిన్ బౌలింగ్‌ను సరిగ్గా ఆడగలరా..? అనే ప్రశ్నకు గంభీర్ సమాధానం ఇచ్చాడు. ''ఈ విషయంపై కచ్చితంగా మాత్రం చెప్పలేను. పుజారా, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ చాలా చక్కగా స్పిన్ బౌలింగ్ను ఎదుర్కోగలరు. విరాట్, పుజారాకు వందకుపైగా టెస్టులు ఆడిన అనుభవం ఉంది. స్పిన్, ఫాస్ట్ బౌలింగ్ను అద్భుతంగా ఆడితేనే అలాంటి వంద మార్కు చేరుకునేందుకు అవకాశం ఉంటుంది. అయితే, ఇప్పుడు డీఆర్ఎస్ చాలా కీలక పాత్ర పోషిస్తోంది. గతంలో డీఆర్ఎస్ లేకుండా, ఫ్రంట్ఫుట్కు వచ్చినా ఎల్బీ కాకుండా ఉండేవారు. కానీ, ఇప్పుడు టెక్నిక్ను మార్చుకుంటూ ముందుకు సాగాలి. లేకపోతే త్వరగా ఆటగాడు పెవిలియన్కు చేరతాడు. దాని గురించి (డీఆర్ఎస్ ప్రభావం) మాత్రం అభిమానులు ఎక్కువగా మాట్లాడరు'' అని గంభీర్ వెల్లడించాడు.

# న్యూజిలాండ్‌లో బుమ్రా సర్జరీ విజయవంతం..

## క్రికెట్ రీఎంట్రీ అప్పుడే..



న్యూఢిల్లీ: కొంతకాలంగా వెన్నునొప్పితో బాధపడుతున్న భారత స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు శస్త్రచికిత్స పూర్తయినట్లు తెలుస్తోంది. శస్త్ర చికిత్స కోసం బుమ్రాను బీసీసీఐ న్యూజిలాండ్‌కు పంపిచింది.జోఫ్రా ఆర్చర్ (ఇంగ్లండ్), షేన్ బాండ్ (న్యూజిలాండ్)కు సర్జరీ చేసిన డాక్టర్ రోవన్ షౌటెన్.. బుమ్రాకు చికిత్స అందించాడు. ఆ సర్జరీ విజయవంతం అయిందని క్రిక్ బజ్ ఓ నివేదికలో తెలిపింది. అయితే, బుమ్రా పూర్తిగా కోలుకుని మైదానంలోకి వచ్చి మళ్లీ ఆడాలంటే దాదాపు ఆరునెలల సమయం పట్టొచ్చు. దీంతో బుమ్రా డబ్ల్యూటీసీ ఫైనల్, ఆసియా కప్లకు దూరం కానున్నాడు. పూర్తి ఫిట్ నెస్ సాధిస్తే అక్టోబర్, నవంబర్‌లో జరిగే వన్డే వరల్డ్ కప్‌లో ఆడే అవకాశం దక్కొచ్చు.న్యూజిలాండ్‌లోని క్రిస్ట్ చర్చ్ పట్టణంలో బుమ్రాకు శస్త్రచికిత్స జరిగింది. ఈ శస్త్ర చికిత్స విజయవంతమైనట్లు, దీని నుంచి ఆయన కోలుకుంటున్నట్లు క్రిక్ బజ్ వెల్లడించింది. బీసీసీఐ పర్యవేక్షణలోని బుమ్రాకు ఈ శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న బుమ్రా పూర్తిగా కోలుకోవడానికి మరి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో రాబోయే ఐపీఎల్, ఆ తర్వాత జరిగే ఆసియా కప్లో కూడా బుమ్రా ఆడే అవకాశం లేదు. గత ఆగస్టులో గాయపడ్డ బుమ్రా అప్పటి నుంచి ఆటకు దూరమయ్యాడు. వెన్ను నొప్పి కారణంగా సెప్టెంబర్లో జరిగిన ఆసియా కప్-2022, టీ20 వరల్ కప్, తాజా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ వంటి కీలక టోర్నీలకు కూడా బుమ్రా దూరమయ్యాడు. త్వరలో ప్రారంభం కానున్న ఐపీఎల్ టోర్నీకి కూడా అందుబాటులో ఉండటం లేదు. ఇది ఐపీఎల్లో బుమ్రా ప్రాతినిధ్యం వహిస్తున్న ముంబై ఇండియన్స్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బగానే చెప్పాలి. సర్జరీ పూర్తైన బుమ్రా కనీసం 24 వారాలపాటు విశ్రాంతి తీసుకోవాల్సి ఉంది. దీంతో కనీసం సెప్టెంబర్ వరకు అతడు ఆటకు దూరంగా ఉండాలి. ఈ నేపథ్యంలో ఆ తర్వాత స్వదేశంలో ప్రారంభమయ్యే వన్డే వరల్ కప్కు మాత్రమే బుమ్రా అందుబాటులోకి వస్తాడు. అంటే ఏడాదికిపైగా బుమ్రా జాతీయ జట్టుకు దూరమవుతున్నాడు.

# శ్రీకర్ భరత్‌కు మద్దతుగా నిలిచిన ద్రవిడ్



న్యూఢిల్లీ: తెలుగు కుర్రాడు శ్రీకర్ భరత్ ప్రస్తుతం ఆస్ట్రేలియాతో నాలుగు టెస్టుల సిరీస్‌లో ఆడుతున్నాడు. అయితే గత మూడు టెస్టుల్లో 8, 6, 23, 17, 3 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో నాలుగు టెస్టుకు అతడిపై వేటు తప్పదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అందుకు తగ్గట్లుగానే మరో యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ అహ్మదాబాద్ టెస్టు కోసం తీవ్రంగా సాధన చేస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి. అతడి శిక్షణను టీమ్‌ఇండియా ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ దగ్గరుండి పర్యవేక్షించినట్లు వార్తలు వచ్చాయి. దీంతో గురువారం నుంచి ప్రారంభమయ్యే టెస్టుకు తుది జట్టులో భరత్‌కు బదులు ఇషాన్ వస్తాడని అనుకుంటున్న వేళ.. రాహుల్ ద్రవిడ్ మాత్రం భరత్‌కు మద్దతుగా మాట్లాడాడు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో విలేకర్లు భరత్ ప్రదర్శనపై ప్రశ్నకు ద్రవిడ్ సమాధానం ఇచ్చాడు.''భరత్ ప్రదర్శనపై మేం ఎలాంటి ఆందోళన చెందడం లేదు. అతడి దృక్పథంపై మళ్లీ ప్రశ్నలు వస్తున్నాయి. సవాళ్లు, పరిస్థితులను అర్థం చేసుకొని ఆడేందుకు ప్రయత్నిస్తాడు. మూడో టెస్టులో భరత్ గొప్పగా రాణించనప్పటికీ.. తొలి ఇన్నింగ్స్లో అతడు చేసిన 17 పరుగులు మాత్రం చాలా కీలకం. దిల్లీలోనూ చాలా పాజిటివ్గా ఆడాడు. కఠినమైన పిచ్‌లపై కాస్త అదృష్టం కలిసిరావాల్సి ఉంటుంది. కానీ, భరత్‌కు అదే కలిసిరాలేదు. అయితే, అతడు ఆడే విధానం బాగుంది. అందుకే భరత్ బ్యాటింగ్‌పై ఆందోళన చెందకుండా మరింత దృష్టిపెడతాం'' అని రాహుల్ ద్రవిడ్ మద్దతుగా నిలిచాడు.శ్రీకర్ భరత్ బ్యాటింగ్‌లో కాస్త నిరాశపరిచినప్పటికీ.. కీపింగ్ నైపుణ్యం మాత్రం ఆకట్టుకుంది. డీఆర్ఎస్‌లు తీసుకోవడంలో కెప్టెన్ రోహిత్ శర్మ నమ్మకాన్ని దక్కించుకున్నాడు. ఇక నాలుగో టెస్టు భారత్‌కు కీలకంగా మారింది. ఇందులో విజయం సాధిస్తేనే టీమ్‌ఇండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్‌కు దూసుకెళ్లే అవకాశాలు మెరుగవుతాయి. లేకపోతే శ్రీలంక - న్యూజి లాండ్ సిరీస్ ఫలితంపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉంటుంది. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా దాదాపు లక్ష మందికిపైగా వస్తారనే అంచనా ఉంది. అలాగే భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని వీక్షించేందుకు వస్తారు.

# రవిశాస్త్రి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన రోహిత్

న్యూఢిల్లీ: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో తొలి రెండు టెస్టుల్లో అద్భుత విజయాలను నమోదు చేసిన టీమ్‌ఇండియా.. మూడో మ్యాచ్‌లో ఓటమిని మూటగట్టుకుంది. ఈ ఓటమిపై మాజీ కోచ్ రవిశాస్త్రి చేసిన వ్యాఖ్యలపై కెప్టెన్ రోహిత్ శర్మ ఘాటుగా స్పందించాడు. 'అతి విశ్వాసమే' మూడో టెస్టులో టీమ్‌ఇండియా కొంపముంచిందని ఓటమి అనంతరం కామెంటరీ బాక్స్‌లో ఉన్న రవిశాస్త్రి వ్యాఖ్యలు చేశాడు. ఈ వ్యాఖ్యలపై రోహిత్ తాజాగా మాట్లాడుతూ.. బయటి వ్యక్తులు చేసే ఇలాంటి వ్యాఖ్యలు చెత్తగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'నిజాయితీగా చెప్పాలంటే.. మేం రెండు మ్యాచ్లు గెలిచాం. బయటి వ్యక్తులేమో అతి విశ్వాసం అంటున్నారు. ఈ వ్యాఖ్యలు చెత్తగా ఉన్నాయి. ఎందుకంటే.. మేం నాలుగు మ్యాచ్లో ఉత్తమ ప్రదర్శన ఇచ్చేందుకే ప్రయత్నిస్తాం. రెండు మ్యాచ్లో గెలవడం ద్వారా మనం ఆగిపోకూడదు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే బయటి వ్యక్తులు.. ముఖ్యంగా డ్రెస్సింగ్ రూమ్లో భాగం కాని వాళ్లకు.. మాలో డ్రెస్సింగ్ రూమ్లో ఏం చర్చ జరుగుతుందో వాళ్లకు ఏం తెలుస్తుంది' అంటూ రోహిత్ మండిపడ్డారు. 'మేం అన్ని మ్యాచ్‌లలో మంచి ప్రదర్శన ఇవ్వాలనుకుంటున్నప్పుడు.. బయటి వ్యక్తులు చేసే ఇలాంటి వ్యాఖ్యలను పట్టించుకోం' అని రోహిత్ స్పష్టం చేశాడు.'ఇది అతి విశ్వాసం కాదు.. కనికరం లేకుండా ఆడటం. ప్రత్యర్థి జట్టుకు ఏ చిన్న అవకాశం ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా ఆడాలని ప్రతి క్రికెటర్ మైండ్లో ఉంటుంది. మేం అదే మైండ్సెట్తో ఆడతాం' అంటూ రోహిత్ వివరించాడు.బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో చివరి టెస్టు.. అహ్మదాబాద్ వేదికగా ఈ నెల 9 నుంచి ప్రారంభం కానుంది.

# అభిమానులు లేనిదే నాలాంటి కళాకారులు లేరు..



అభిమానులు లేనిదే నాలాంటి కళాకా రులు లేరన్నారు నటసింహ, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.. విజయవాడలో వేగా జ్యూవెలరీ షోరూంను ప్రజ్ఞా జైస్వాల్, వేగా జ్యూవెలరీ సంస్థల ప్రతినిధులు నవీన్ కుమార్, సుధాకర్‌లతో కలిసి ప్రారంభించిన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేగా జ్యువెలర్స్ ప్రారంభోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.. చాలా మంది బంగారు షాపు ప్రారంభోత్సవానికి వస్తున్నానంటే రకరకాలుగా మాట్లాడుకున్నారు.. ఆయన నాకేమీ పర్వాలేదు.. తెలుగువారిని ముందుండి నడిపించడంలో నేనెప్పుడూ ముందుంటానని చెప్పుకొచ్చారు.. ఇక, మా ఇంటి పేరుతో ఉన్న నందమూరి రోడ్ లో ఈ షోరూంను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు బాలయ్య.మహిళలకు ఎంతో ఇష్టమైనవి ఆభరణాలు కమ్మలు, గాజులు, బంగారుపు నగలను భర్తలతో చెప్పి కొనిచ్చుకోండి అంటూ మహిళలకు సూచించిన బాలయ్య.. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.. మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారు.. మన తెలుగింటి ఆడపడుచులు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్న వారందరికీ కూడా నా ప్రత్యేక అభినందనలు అన్నారు.. ఇక, తాజాగా విడుదలైన తన చిత్రం వీర సింహారెడ్డి చిత్రాన్ని ప్రజలందరూ ఆదరించారాన్ని ఆనందం వ్యక్తం చేశారు.. మరోవైపు అన్ స్టాపబుల్ టాక్ షో ని అంతా కలిసి విజయవంతం చేశారని కృతజ్ఞతలు తెలిపారు.. అభిమానులు లేనిదే నాలాంటి కళాకారులు లేరన్న బాలయ్య.. మహిళా దినోత్సవం సందర్భంగా అన్ని రంగాలలో సాధికారత సాధించిన మహిళలందరికీ ఇవే నా శుభాకాంక్షలు అన్నారు. ఇక, బాలయ్య, హీరోయిన్ ప్రజ్ఞా జైస్వాల్ విజయవాడ రావడంతో.. అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.. దీంతో.. నందమూరి రోడ్ సందడిగా మారింది.

# నా తండ్రి నీచుడు.. అందుకే సిగ్గులేకుండా చెప్పా: ఖుష్బూ



ప్రస్తుతం సమాజంలో ఒక మహిళ.. నిజాన్ని నిజాయితీగా చెప్పినా ఆమెపై విమర్శలు గుప్పిస్తున్నారే కానీ సపోర్ట్ ఇచ్చేవారు చాలా తక్కువమంది ఉన్నారు. అది హీరోయిన్లు అయితే మరింత ట్రోల్స్ చేస్తూ ఉంటారు. ఏ విషయంలో అయినా ఒక ఆడది అబద్దాలు చెప్తుందేమో కానీ లైంగిక వేధింపులకు గురయ్యాను అని మాత్రం పొరపాటున కూడా చెప్పదు. ఇక ఇండస్ట్రీలో ఆ విషయం చెప్తే ఎక్కడ తమ కెరీర్ ను నాశనం చేస్తరేమో అన్న భయంతో ఎంత బాధ ఉన్నా బయటికి మాత్రం నవ్వుతూ కనిపిస్తారు. ఇక ఈ మధ్యనే వారు ఆ భయాన్ని వదిలిపెట్టారు. తమను లైంగికంగా వేధించనవారి పేరులు మీడియా ముందుకు చెప్పుకొస్తున్నారు.రెండు రోజుల క్రితం సీనియర్ నటి ఖుష్బూ తాను చిన్నప్పుడు లైంగిక వేధింపులకు గురయ్యినట్లు చెప్పుకొచ్చింది. తన కన్న తండ్రే తనను లైంగికంగా వేధించినట్లు చెప్పుకొచ్చింది. దీంతో ఆమెకు సపోర్ట్ చేయాల్సింది పోయి.. ఆమెపై ట్రోల్స్ చేస్తున్నారు. సిగ్గులేదా..? కన్నతండ్రి ఇలా చేశాడు అని చెప్పి పరువు తీస్తున్నావ్ అంటూ విమర్శిస్తున్నారు. ఇక ఈ విమర్శలపై ఖుష్బూ స్పందించింది. నా తండ్రి నీచుడు. అతడి గురించి చెప్పడానికి నేనెందుకు సిగ్గుపడాలి. సిగ్గుపడాల్సింది నేను కాదు అలా నాతో ప్రవర్తించిన వ్యక్తి.. ఈ విషయం చెప్పడం వలన నాలా బాధపడిన వారు ఇప్పుడు బయటికి వచ్చి వారికి జరిగిన చేదు అనుభవాలను ఎంతో ధైర్యంగా చెప్పుకొస్తున్నారు అని తెలిపింది. ప్రస్తుతం ఖుష్బూ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

మనం సినిమా

manamcinema

# ఎన్టీఆర్-ధనుష్ వెట్రిమారన్ మూవీ నిజమేనా?



ఎన్టీఆర్, ధనుష్ కథానాయకులుగా తమిళ దర్శకుడు వెట్రిమారన్ ఓ పాన్ ఇండియా మూవీని చేస్తున్నారని గత కొద్ది రోజులుగా వార్తలు చక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే.గత రెండు రోజులుగా సోషల్మీడియాలో ఈ వార్త విపరీతంగా ట్రెండ్ అవుతోంది. అధికారికంగా ప్రకటించడమే తరువాయి అంటూ పలు వెబ్సైట్లు సైతం రాసుకొచ్చాయి. ఈ క్రమంలో తాజా వార్తలపై ఎన్టీఆర్ టీమ్ స్పందించింది. అవన్నీ ఆధారాల్లేని వార్తలని, అవాస్తవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రకటన కూడా విడుదల చేశారు.''ఎన్టీఆర్, ధనుష్, వెట్రిమారన్లు కలిసి సినిమా చేస్తున్నారని, గత రెండు, మూడు రోజులుగా కొన్ని అనధికార వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఆ వార్తలన్నీ అవాస్తవం. దయచేసి ఆ ఊహాగానాలను నమ్మొద్దు'' అని పేర్కొంది. ఇక ఈ సినిమా పాన్ ఇండియా మూవీ అని, రెండు భాగాలుగా వస్తుందని కూడా కొందరు రాసుకొచ్చారు.ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటిస్తున్నారు. జాన్వీకపూర్ కథానాయిక. 'ఎన్టీఆర్ 30' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాతోనే జాన్వీ తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెడుతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఆస్కార్ అవార్డుల వేడుకలో పాల్గొనేందుకు లాస్ ఏంజిల్స్ వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాత కొరటాల మూవీ షూటింగ్ పాల్గొంటారు. దీని తర్వాత ప్రశాంత్నీల్ దర్శకత్వంలో ఓ మూవీని చేస్తారు. పాన్ ఇండియా మూవీగా ఇది తెరకెక్కనుంది. మరోవైపు విజయ్సేతుపతితో వెట్రిమారన్ ఓ సినిమా చేస్తున్నారు. దీని తర్వాత సూర్యతో 'వాడివసల్' చేస్తారు. ఇక ధనుష్ ఇటీవల 'సార్'తో మంచి విజయాన్ని అందుకోగా, ప్రస్తుతం అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో 'కెప్టెన్ మిల్లర్' మూవీ చేస్తుండగా, దీని తర్వాత శేఖర్ కమ్ములతో ఓ సినిమా చేయనున్నారు.

# భలే గమ్మత్తుగా రామ్ చరణ్- శంకర్ టైటిల్..?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా మారాడు. ఆర్ఆర్ఆర్ తర్వాత చరణ్ నటిస్తున్న చిత్రం చరణ్ 15. స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా దిల్ రాజు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.ఇక ఈ చిత్రంలో చరణ్ సరసన కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తుండగా.. అంజలి, శ్రీకాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇకపోతే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకొంటుంది. ఈ చిత్రంలో చరణ్ రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించనున్నాడు. తండ్రి కొడుకులుగా తొలిసారి చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.ఇక ఈ సినిమా టైటిల్ గురించి ఎప్పటినుంచో సోషల్ మీడియాలో రచ్చ జరుగుతోంది. సర్కారోడు, అధికారి, సీఎం అంటూ ఏవేవో పేర్లు వినిపిస్తున్నాయి. ఇక తాజాగా ఆ లిస్ట్‌లోకి ఇంకో టైటిల్ వచ్చి చేరింది. అదే 'సీఈఓ'. ఈ టైటిల్ ను మేకర్స్ ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఇందులో చరణ్ ఎన్నికల అధికారిగా కనిపించనున్నాడు. దీంతో ఈ టైటిల్ అందుకు పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని చెప్పుకొస్తున్నారు. సీఈఓ అంటే చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ అని అర్థం అంట. ఇక ఇదే టైటిల్ ను ఫిక్స్ చేయమంటూ అభిమానులు చెప్పుకొస్తున్నారు. ఇంకొంతమంది భలే గమ్మత్తుగా ఉందే అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరి ఇందులో నిజం ఎంత అనేది తెలియాలంటే మేకర్స్ అధికారికంగా ప్రకటించేవరకు ఆగాల్సిందే.

# బాహుబలిలో ఆ పాత్ర కోసం ఆడిషన్‌కు వెళ్లా.. అందుకే ఇవ్వలేదు!



తెలుగు సినీ ఖ్యాతిని పెంచుతూ అగ్ర దర్శకుడు రాజమౌళి దర్శకత్వం లో తెరకెక్కిన అద్భుతమైన విజువల్ వండర్ 'బాహుబలి'. రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా పాన్ ఇండియా మూవీ రూపు రేఖలనే మార్చేసింది. ఈ సినిమాలో నటించిన ప్రతినటుడికీ ఎంతో గుర్తింపు వచ్చింది. అయితే, కొందరు నటీనటులు ఈ సినిమాలో చేసే అవకాశాన్ని వివిధ కారణాల వల్ల కోల్పోయారు. అలాంటి వారిలో అందాల కథానాయిక రాశీఖన్నా కూడా ఒకరు. తాను 'బాహుబలి'లో ఎందుకు నటించలేకపోయిందోనన్న విషయాన్ని ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు.''బాహుబలి' ఆడిషన్స్ జరుగుతున్నాయని తెలిసి, నేనూ వచ్చాను. అందులో తమన్నా పోషించిన అవంతిక పాత్ర కోసం ఆడిషన్ ఇచ్చాను. అయితే, సుకుమారమైన ముఖం, చేతిలో కత్తి ఉండటాన్ని రాజమౌళి సర్ అస్సలు చూడలేకపోయారు. ఆ పాత్రకు అందంతో పాటు, రఫ్లుక్ కూడా కావాలి. నేను ప్రేమ కథలకు చక్కగా సరిపోతానని భావించి, 'నా స్నేహితుడు ఒకరు లవ్‌స్టోరీ చేస్తున్నారు. అక్కడకు వెళ్లు. ఆ కథ కూడా నీకు బాగా నచ్చుతుంది' అన్నారు. అలా నేను ఆ నిర్మాత దగ్గరకు వెళ్లి కథ విన్నా. దక్షిణాది సినిమాలంటే పాటలు, డ్యాన్స్ అనే భావన ఉండేది. కానీ, 'ఊహలు గుస గుసలాడే' చేసిన తర్వాత నాకు మంచి పేరువచ్చింది.తెలుగు ప్రేక్షకులు నన్ను ఆదరించారు. తమిళ్, మల యాళ అవకాశాలు వచ్చాయి'' అని రాశీఖన్నా చెప్పుకొచ్చింది.ఆ సినిమా తర్వాత వివిధ భాషల్లో మంచి పాత్రలు దక్కించుకున్నారు రాశీఖన్నా. ఇటీవల వెబ్ సిరీస్‌లోనూ ఆమె నటి స్తున్నారు. గతేడాది 'రుద్ర' లో అలరించగా, తాజాగా 'ఫర్జీ'లో మంచి పాత్ర ను చేశారు. నటిగానే కాదు, గాయ నిగా కూడా తనదైన ముద్రవేశారు. ప్రస్తుతం ఆమె నటిస్తున్న 'యోధ' చిత్రం చిత్రీకరణ దశలో ఉంది. తెలుగులో ఆమె నటించిన చివరి చిత్రం 'థ్యాంక్యూ'. తమిళంలో 'తిరుచిత్రాంబళం'లో నటించి అలరించారు.

# 'పుష్పరాజ్'తో నేచురల్ బ్యూటీ.. ఫిక్సేనా..?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తోన్న క్రేజీ ప్రాజెక్టులో ఒకటి 'పుష్ప 2'. సుకుమార్ దర్శకత్వం వహిస్తోన్న ఈ ఊర మాస్ సినిమా కోసం సినీ ప్రియులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో 'పుష్ప 2'కు సంబంధించిన ఓ ఆసక్తికర వార్త ఇప్పుడు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. నేచురల్ బ్యూటీ సాయిపల్లవి ఈ సినిమాలో నటించనున్నారని సమాచారం. ఇందులో ఓ పాత్ర కోసం సుకుమార్ టీమ్ ఆమెను సంప్రదించిందని, రోల్ నచ్చడంతో ఆమె వెంటనే ఓకే చెప్పిందని, షూట్ కోసం పది రోజులపాటు డేట్స్ ఇచ్చిందని నెట్టింట ప్రచారం జోరందుకుంది. ఈ వార్తలపై అటు బన్నీ అభిమానులు, ఇటు సాయిపల్లవి ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, సాయిపల్లవి నిజంగానే ఈసినిమాలో నటిస్తున్నారా? అనే దానిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కిన పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పుష్ప ది రైజ్'. అల్లు అర్జున్ - సుకుమార్ కాంబోలో వచ్చిన హ్యాట్రిక్ ప్రాజెక్ట్ ఇది. రష్మిక కథానాయిక. 2021లో విడుదలైన ఈ యాక్షన్ ఎంటర్టైనర్ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. సాయిపల్లవి విషయానికి వస్తే.. గతేడాది విడుదలైన 'విరాటపర్వం', 'గార్గి'తో మంచి పేరు సొంతం చేసుకున్నారు. వీటి తర్వాత ఆమె నుంచి కొత్త సినిమా అప్డేట్ ఏమీ రాలేదు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.